నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18 వసంతాలు
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
శనివారం 07 సెప్టెంబర్ 2024 : పేజీలు 8

# వాడ వాడలో వినాయక విగ్రహాలు



కలసపాడు. మేజర్‌న్యూస్ . కలసపాడు మండలంలో శుక్రవారం సాయంత్రం వినాయక విగ్రహాలు మండలంలోని ప్రతి గ్రామంలో నిలబెట్టడం జరిగింది. పిల్లలు పెద్దలు రంగులు చల్లుకొని. తలకు రంగుల గుడ్డలు కట్టుకుని తప్పెట వాయిద్యాలతో వినాయక విగ్రహాన్ని ప్రతి గ్రామంలో దేవాలయాల దగ్గర నిలబెట్టడం జరిగింది. చెన్నారెడ్డి పల్లి గ్రామంలో వినాయక విగ్రహాన్ని డప్పు వాయిద్యాలతో రాములు దేవాలయం దగ్గర నిలబెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కూర రామ సుబ్బారెడ్డి. కొండ చిన్న భాస్కర్ రెడ్డి. వంశీకృష్ణ నాయుడు. ఎలకరి శ్రీనివాసులు. సురా వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.















**ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ**

వార్త 5లో

# ఉచిత ఇసుక పాలసీని పారదర్శకంగా అమలు చేయాలి

**ఉచిత ఇసుక విధానం తీసుకొచ్చిన ఘనత సీఎం నారా చంద్రబాబు - లాభాపేక్ష లేకుండా వినియోగదారులకు ఇసుక సరఫరా చేయాలి**

**ఇసుకను ఉచితంగా ప్రజలకు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం - రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : జిల్లాలో ఉచిత ఇసుక పాలసీని పారదర్శకంగా అమలు చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇసుక రీచ్ నిర్వాహ కులకు సూచించారు. శుక్రవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాజంపేట మండలం, బాలరా జుపల్లెలో ఇసుక రీచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వానికి ఎటువంటి లాభాపేక్ష లేకుండా కేవలం నిర్వహణ చార్జీలు వసూలుతో వినియోగదారులకు డిపోల ద్వారా ఇసు కను సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత ఇసుక విధానం తీసుకొచ్చిన ఘనత ఒక మన ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. ఇసుక నిర్వాహకులు లాభాపేక్ష లేకుండా వినియోగదారులకు ఇసుక సరఫరా చేయాలని ఇసుక సరఫరాలో ఎటువంటి సమస్యలు తలెత్తకూడదన్నారు. ఇసుకను ఉచితంగా ప్రజలకు అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని ప్రజలం దరూ ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఉచిత ఇసుక విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అవకత వకల వల్ల ప్రస్తుతం ఇసుక లభించక ఎంతో ఇబ్బంది పడుతు న్నప్పటికీ అన్ని రంగాలకు సమృద్ధిగా ఇసుక సరఫరా

6లో

# దోమల నియంత్రణ - మనందరి బాధ్యత

## సబ్ యూనిట్ అధికారి: సిద్దయ్య



వేముల మేజర్ న్యూస్ : వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేల్పులలో ఫ్రైడే - డ్రైడే సందర్భంగా ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి ప్రజలకు దోమకాట వల్ల వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి:సిద్దయ్య మాట్లాడుతూ, దోమ కాటు వలన మలేరియా,డెంగ్యూ,చికెన్ గునియా, మెదడు వాపు వ్యాధి,ఫైలేరియా వంటి వ్యాధులు వస్తాయని, కావున దోమలు వృద్ధి చెందకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఫ్రైడే- డ్రైడే కార్యక్రమం నిర్వహించాలని అలాగే నీరు నిల్వ ఉంచిన తొట్లు మరియు ఇతర పాత్రలు మూసి ఉంచాలి, ఇంట్లో ఉన్న నీటి కొళాయిల వద్ద నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి, శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులను ధరించాలి. వారానికి ఒకసారి నీటి తొట్టెలను ఇతర పాత్రను శుభ్రంగా కడిగి తుడిచి మరల నేను నింపుకోవాలి. దోమతెరను తప్పనిసరిగా వాడాలి సాయంత్రం ఐదు నుండి 6 గంటల సమయంలో తలుపులు కిటికీలు మూసి ఉంచాలి. ఇంటి లోపల పనికిరాని చెత్తను ఉంచరాదు. మురుగునీరు చేరకుండా చూసుకోవాలి. పనికిరాని చెత్త లేకుండా చూసుకోవాలి, కుళాయి వద్ద నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి, అలా చేసిన ఎడల దోమలు వృద్ధ చెందవు అని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు భాస్కర్, నాగేశ్వరి ఎం.ఎల్.హెచ్.పి.వీణా కుమారి ఆశా కార్యకర్త లక్ష్మీదేవి పాల్గొన్నారు.

# ప్రాచీన వారసత్వ సంపద విలువను తెలపాలి



కడప కల్చరల్ మేజర్‌న్యూస్: మన భారతీయ వారసత్వ సంపద ఎంతో గొప్పదని దాని విలువ తెలుసుకొని కాపాడుకోవలసిన అవసరం ఉందని భారత జాతీయ కళా సంస్కృతి వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) జిల్లా కన్వీనర్ లయన్ కె. చిన్నపరెడ్డి అన్నారు. శుక్రవారం కడప నగరంలోని బాల వికాస్ హైస్కూలులో ఇటీవల సంస్థ నిర్వహించిన పోటీలలో విజేతల్కైన 8వ తరగతి విద్యార్థి జియోన్ ప్రణుతికి ప్రథమ బహుమతి, 10వ తరగతి విద్యార్థి బి.దీక్షితకు ద్వితీయ బహుమతి ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జ్ఞాన సంపాదనలో భాగంగా మన దేశం సంస్కృతి సంప్రదాయాలు, వారసత్వ సంపద గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇంటాక్ సంస్థ అలాంటి వాటిపట్ల విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు కృషిచేస్తోందని త్వరలో పాఠశాలల్లో హెరిటేజ్ క్లబ్బులు ఏర్పాటు చేస్తామన్నారు. పాఠశాల యాజమాన్యాలు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే పిల్లల ప్రతిభ వికసిస్తుందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ గంగయ్య, వ్యవస్థాపకులు సుబ్బరాయుడులు మాట్లాడుతూ ఇంటాక్ సంస్థ బాలల మేధస్సును పదునుపెట్టే కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండడం అభినందనీయమని కలెక్టర్ ద్వారా నిర్వహించనున్న బాలల దినోత్సవ కార్యక్రమాల్లో తాము తప్పక పాల్గొంటామని తెలిపారు. వైవియు ఆచార్యులు ఎన్. ఈశ్వర రెడ్డి మాట్లాడుతూ జిల్లా వారసత్వ పర్యాటక ప్రాంతాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు గురుమోహన్ రెడ్డి, డా. చింతకుంట శివారెడ్డి, ఎస్.ఎండి. బాషా, తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ మలేరియా రక్త పరీక్షలు వైద్య శిబిరం



గోపవరం, మేజర్‌న్యూస్ : రోజు ఉదయం డాక్టర్ శ్రీనివాసులు మెడికల్ ఆఫీసర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ సురేంద్ర నగర్ వారి ఆధ్వర్యంలో బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో చెన్నంపల్లి నందు అనుమానం ఉన్న కిటకాజనిత వ్యాదులు అయినా డెంగీ,మలేరియామొ " లకు వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్యం,రక్త పరీక్షలు ప్రజలకు చేయడమైనది, ఈ కార్యక్రమం లో డాక్టర్ శ్రీనివాసులు, మరియు బి. వెంగయ్య హెల్త్ ఎడ్యుకేటర్ వారి మాట్లాడుతూ, పరిసరాల, వ్యక్తి గత, పరిశుభ్రత పాటించ లని పేర్కొన్నారు,నీళ్ల మరియు కిటకజానీత వ్యాదులు పై ప్రజల లకు అవగహన కలిపించాడుమైనది,ఈ కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసులు, హెల్త్ ఎడ్యుకేటర్ బి. వెంగయ్య, సబ్ యూనిట్ ఆఫీసర్ బ్రాహ్మజీ,ల్యాబ్ టెక్నీషియన్, సుభాన్, సంధ్య లక్ష్మి నారాయణమ్మ, ఏ.ఎన్.యంలు, ఆశలు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి టైక్వాండో పోటీలకు ఏపీ కోచ్‌గా మాస్టర్ నాయబ్ రసూల్



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : టైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 8,9,10వ తేదీలలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఆగ్రా నందు జరగబోవు జాతీయ స్థాయి టైక్వాండో పోటీలకు ఆంధ్రప్రదేశ్ టీమ్ కోచ్ గా కడప జిల్లా టైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి పోరుమామిళ్ళకు చెందిన మాస్టర్ నాయబ్ రసూల్‌ను నియమించినట్లు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ వేణుగోపాల్ తెలిపారు. ఈ పోటీలోకి అన్ని జిల్లాల నుండి సబ్ జూనియర్స్ మరియు జూనియర్స్ సుమారు 86 మంది క్రీడాకారులు పాల్గొంటారని మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు.

# 5 సార్లు రక్తదానం చేసిన యువకుడు దానం సుధాకర్



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్: పోరుమామిళ్ళ మండలం రంగసముద్రం గ్రామ పంచాయితీ ఎస్టీ కాలానికి చెందిన పుష్పాంజలి అనే మహిళ పోరుమామిల్లలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ నందు ఆపరేషన్ నిమిత్తమై చేరగా హాస్పిటల్ వైద్య సిబ్బంది బిఏ పాజిటివ్‌బి రక్తం ఏర్పాటు చేసుకోవాల్సిందిగా తెలిపారు. పేషెంట్ తరపున బంధు మిత్రులు రక్తం కోసం రైట్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు షేక్ నాయబ్ రసూల్‌ను సంప్రదించగా అతను స్పందించి పోరుమామిళ్ల పట్టణానికి చెందిన దారం సుధాకర్ రక్తం అత్యవసరంగా రక్త దానం చేపించారు. ఈ సందర్భంగా సంస్థ ఫౌండర్ రసూల్ ప్రసాద్ లు అడిగిన వెంటనే 5వసారి రక్తదానం చేసిన సుధాకర్‌ను అభినందించారు. ఎవరికైనా అత్యవసరంగా రక్తం కావాలనుకుంటే 8125991900, వాట్స్ అప్ నంబర్‌కి మెసేజ్ చేయాలని తెలిపారు.

# విజయవాడ వరద బాధితుల ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, ఇన్చార్జి భూపేష్ రెడ్డి



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: విజయవాడ వరద ముంపు ప్రాంతంలో జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి భూపేష్ రెడ్డి పర్యటించారు. అక్కడ వరద బాధితులు కష్టాలను గుర్తించి వారికి సహాయ సహకారాలు బట్టలు ,వస్తువులు, ఆహార ప్యాకెట్లు, చీరలు, టవలు , దుప్పట్లు వివిధ రకాల సేవలు అందించారు. వరద ప్రాంతాల ప్రజల స్థితిగతులను పరిశీలించి సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి చాటుకున్నారు. అనంతరం ఆదినారాయణ రెడ్డి పత్రిక ముఖ్యముకంగా మాట్లాడుతూ వరద బాధితులకు తాము పండగ ఉంటామని , వారికి మరిన్ని సహాయ సహకారాలు అందించడానికి కేంద్ర ప్రభుత్వం తరపున, రాష్ట్ర ప్రభుత్వం నుండి కృషి చేస్తామని తెలిపారు.

# మట్టి విగ్రహాలు వాడండి వాతావరణమే కాపాడండి: కమిషనర్



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో మల్లు ఫౌండేషన్, మన ఊరి కోసం టీమ్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ దగ్గర ఉచిత మట్టి వినాయక విగ్రహాలు, పూల మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునిసిపల్ కమీషనర్ రామకృష్ణయ్య , మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మల్లు గోపాల్ రెడ్డి హాజరై వినాయక విగ్రహాలు, పూల మొక్కలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ రామకృష్ణయ్య మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు కాకుండా మట్టి విగ్రహాలు వాడి మన పర్యావరణాన్ని మనమే పరిరక్షించుకోవాలనే ముఖ్య ఉద్దేశంతో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా వినాయక చవితి నిర్వహించుకుంటారని ప్రతి ఒక్కరూ వినాయక చవితి రోజు వినాయకుని పూజిస్తారని కావున దయచేసి అందరూ మట్టి వినాయక విగ్రహాలనే వాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మన ఊరి కోసం టీమ్ సభ్యులు, మల్లు ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులకు ఘన సన్మానం



బద్వేల్,మేజర్‌న్యూస్: వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రసేన గుప్త జయంతి వారోత్సవాలలో భాగంగా ఆర్యవైశ్య జర్నలిస్టులనీ వాసవి క్లబ్, వనిత క్లబ్ ఆధ్వ ర్యంలో బద్వేల్ పట్టణములోనీ జర్నలిస్ట్ వృత్తిలో పనిచేసే ఆర్యవైశ్యలకు శుక్రవారం శ్రీ కన్యకా పరమేశ్వరిఅమ్మవారి సన్నిధిలో శాలువాతో సత్కరించి జర్నలిస్టు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్, వనిత క్లబ్ అధ్యక్షులు పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## మట్టి గణపతి పర్యావరణహితం



పుల్లంపేట, మేజర్ న్యూస్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కృష్ణంపల్లి నందు విద్యార్థులు అంతా మట్టితో బుజ్జి గణపతులను చేసుకొని రావడం జరిగింది. విద్యార్థులు ఈవిధంగా గణపతి ప్రతిమలను తయారు చేసుకొని రావడాన్ని ప్రధానోపాధ్యాయుడు సి.వి. రమణ మూర్తి సహోపాధ్యాయుడు ఎన్ విశ్వ నాథ్ ప్రశంసించడం జరిగింది. నేడు ఎక్కువగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ఉపయోగించి విగ్నేసుని ప్రతిమలను తయారు చేయడం వల్ల పర్యావరణ కాలుష్యము, నీటి కాలుష్యము జరిగి పర్యావరణానికి, ప్రజలకు ఎంతో నష్టాన్ని కలిగిస్తున్నాయనీ, అందుకోసమే పర్యావరణ కాలుష్యం లేకుండా విగ్నేశ్వ రుని మట్టి బొమ్మలను తయారు చేయడం వాటిని పూజించడం చాలా మంచి పరిణామం అని ప్రధానోపాధ్యాయులు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో విఘ్నేశ్వరుని యొక్క పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థులు పట్టుగనపతులను గ్రామస్తులకు పంపిణీ చేయడం జరిగింది.

## శ్రీ రామాలయ మహారాజు గోపురం ప్రారంభోత్సవంలో మంత్రి





రాయచోటి, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంలోని గాలి వీడు మండలంలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ రామాలయ మహారాజు గోపురాన్ని శుక్రవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. గాలి వీడు మండలంలోని రామాలయానికి చేరుకున్న మంత్రికి వేద పండితులు మంగళ వాయిద్యాల నడుమ వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపానికి చేరుకున్న ముఖ్య అతిథులకు ఆలయ అర్చకులు వేదాశ్వీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా గాలివీడు మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు మంత్రికి ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికి శాలువా గజమాలతో సన్మానించారు.

## గురువుకి సరైన నిర్వచనం డాక్టర్ ఏ.ఆర్.సురేష్



మదనపల్లె,మేజర్ న్యూస్ : విద్యార్థులను ఆత్మరక్షణ కరాటే విద్యలో మేటిగా తీర్చిదిద్ది సమాజ ఉపకారిగా పేరొందిన గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఏ.ఆర్.సురేష్ ను విద్యార్థులు గుండెల్లో దాచుకుని తమ అభిమానాన్ని చాటిచెప్పారు. ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగిన డాక్టర్ ఏ.ఆర్. సురేష్‌ను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఘనంగా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కరాటే విద్యార్థులతో కలిసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాలలుగ వేసి నివాళులర్పించారు.గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఏ.ఆర్.సురేష్ ఆధ్వర్యంలో ఒకినావా గొజరియో డూ ఫెడరేషన్ వ్యవస్థాపకులు గ్రాండ్ మాస్టర్ అనంతన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లా డుతూ కరాటేలో ఉన్నత స్థాయిలో రాణించడాని కరాటే విద్య అందించిన గురువు అనంతన్ మరచిపోకుండా పూజిం చడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో కరాటే విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పర్యావరణ ఆవశ్యకతను తెలియజేసిన మిట్స్ విద్యార్థులు



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు మిట్స్ సోషల్ రెస్పాన్సిబుల్ క్లబ్ వారు కళాశాల నందు వినాయక మట్టి విగ్రహ తయారీ పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఆసక్తిగా మట్టి విగ్రహ తయారీ పోటీలలో పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి వినాయకుడిని పూజించడం అంటే మన ప్రకృతిని పూజించడంతో సమానమన్నారు.వినాయకుడి బొమ్మని మట్టితోనే చేయాలని శాస్త్రం చెబుతోందని అయితే ఈమధ్యకాలంలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తోనే వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారని,ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ అంటే దాదాపు అది విష పదార్థంతోనే సమానమన్నారు.ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ కారణంగా వాతావరణ కాలుష్యం పెరుగుతుంది. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన వినాయకుడిని నిమజ్జనం చేసే నీళ్ళు పూర్తిగా కలుషితమైపోతాయి. మట్టి వినయాకుడితో అయితే కాలుష్య మనే ప్రశ్నే వుండదన్నారు.పర్యావరణాన్ని ప్రేమించే వినాయకుడు కూడా తనను మట్టితో చేసేవారినే ఇష్టపడతాడన్నారు.విద్యార్థులు తయారుచేసిన మట్టి విగ్రహాలను పరిశీలించి బహుమతులను కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమాల్ బాషా అందించారు.ఈ కార్య క్రమంలో కళాశాల ఏం.ఎస్.ఆర్ క్లబ్ కో-ఆర్డినేటర్ షాఈజ్ అహమ్మద్,మ్యాథ్స్ విభాగాధి పతి డాక్టర్ రమేష్ రెడ్డి,ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ సమీనా,ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు దేవప్రసాద్ రెడ్డికి సన్మానం



రాయచోటి, మేజర్ న్యూస్: రాయచోటి నియోజకవర్గంలోని సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న నిమ్మనపల్లి దేవప్రసాదరెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారం పొందిన సందర్భంగా శుక్రవారం ఉదయం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గురుపూజో త్సవం సందర్భంగా గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి, డీఈవో శివప్రకాశ్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకోవడం గొప్ప విషయం అన్నారు. ఉత్తమ సేవలతోనే ఉపాధ్యాయులకు సమాజంలో గుర్తింపు లభిస్తుం దన్నారు. ప్రస్తుత ఉపాధ్యాయులు మారుతున్న కాలానికి అనుగు ణం గా విద్యార్థులకు నైతిక విలువలు, సామాజిక స్పృహ, శాస్త్రీయత గురించి నేర్పించా లన్నారు. నిరంతరం పాఠశాల అభివృద్ధికి పాటు పడడమే కాకుండా సమయపాలన పాటించడంలో, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో దేవప్రసాద్ రెడ్డి ముందంజలో ఉన్నారన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు దేవప్రసాదరెడ్డిని పూల మాలలతోనూ, దుశ్యాలవులతోనూ, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి ఓబుల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సాంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత భారతీయులదే

### పాఠశాలలో ఘనంగా ముందస్తు వినాయక చవితి వేడుకలు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : భారతీయ ఆచార, సాంప్రదాయాలు ప్రపంచ దేశాలకే ఆదర్శమని మదనపల్లి పట్టణం,నీరుగట్టువారిపల్లి లోని బ్రిలియంట్ హైస్కూల్ కరస్పాండెంట్ మొరుంపల్లి సహదేవరెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం పాఠశాల ఆవరణంలో ముందస్తు వినాయక చవితి సంబరాలు అంబరాన్నంటాయి. పాఠశాల విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో అలరించారు. వారు తయారు చేసిన మట్టి గణపయ్యలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ముందుగా కరస్పాండెంట్ మొరుంపల్లి సహదేవ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు మొరుంపల్లి రజినీలు గోమాతకు పూజ చేసి మన సంస్కృతిని గొప్పతనాన్ని తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం ఏపని మొదలు పెట్టాలన్న ముందుగా వినాయకుడిని పూజిస్తామన్నారు.అయన దేవతలందరికీ ఆది దేవుడని పురణాలు చెబుతున్నాయన్నారు.పట్టణం,పల్లెల్లో వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ అన్నారు.మన పూర్వీకులు అందించిన పర్వదినాలను సాంప్రదాయ బద్దంగా జరుపుకోవడం ద్వారా భావితరాలకు మన సంస్కృతి, సాంప్రదాయాలను అందించవచ్చునని విద్యార్థులకు సూచించారు. ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను ఏర్పాటు చేసి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సేదా స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో మట్టివినాయక ప్రతిమలు పంపిణీ



మదనపల్లె, మేజర్ న్యూస్ : వినాయక చవితి పండుగను పురస్కరించు కొని పోతపోలు మాజీ సర్పంచ్ ఖాదర్ ఖాన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణి చేశారు. శుక్రవారం తాజ్ హోటల్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక మట్టివిగ్రహాలు పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు పంపిణి చేశారు.ప్రతి ఒక్కరికి మట్టి గణపతి ప్రతిమ,పూల మొక్క, టెంకాయను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ప్రజలందరికి చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.తాజ్ హోటల్ అధినేత మాజీ సర్పంచ్ పఠాన్ ఖాదర్ ఖాన్ ఆధ్వర్యంలో వినాయకుని ప్రతిమల పంపిణీ చేయడం పట్ల అభినందనలు తెలి పారు. ప్రజలందరు చవితి పండుగను సంతోషంగా జరుపు కోవా లని, ప్రతి కుటుంబానికి గణపతి దేవుడి ఆశీస్సులు వుంటా యిన్నారు. ఆనంతరం పఠాన్ ఖాదర్‌ఖాన్ మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవ డం సంతోషంగా ఉందని పేర్కొ న్నారు. ప్రతి ఏటా చవితి పండుగకు వినాయకుడి మట్టి ప్రతిమలను పంపిణీ చేయడం అనవాయితీగా నిర్వహించడం జరుగుతోందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ధాత్రి ఫౌండేషన్ అధినేత్రి డాక్టర్ స్వాతి,మాజీ టౌన్ బ్యాంకు చైర్మన్ నాదెళ్ల విద్యా సాగర్, నాయకులు పచ్చిపాల రామకృష్ణ ఆచారి, గంగారపు రామ్మూర్తి నాయుడు, రామిశెట్టి (కమలామగ్రి) కృష్ణ,మాజీ జడ్పిటిసి రంగప్ప,రాటకొండ మధుబాబు,ఒంటికొండ వెంకటేష్, సంఘం రమేష్, బండి అమర, శివకృష్ణ, ఓం శాంతి పద్మావతి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాలు పంపిణీ చేసిన చార్టెడ్ అకౌంటెంట్ దినకర్



పీలేరు మేజర్ న్యూస్ పీలేరు నియోజకవర్గంకలికిరి మండలం కలికిరి పంచాయతీలోని రెడ్డివారి పల్లి గ్రామంలో శుక్రవారం మాజీ మండల అధ్యక్షుడు చంద్ర కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీకా రెడ్డి చేతుల మీదుగా రెడ్డివారిపల్లె గ్రామ పరిధిలోని 13 గ్రామాలకు మూడు లక్షల విలువ కలిగిన వినాయక విగ్రహాలను అందజేశారు. ఈ విగ్రహాలను నల్లారి అనుచరుడైన దివంగత సిబ్బాల బాబు కుమారుడు చార్టెడ్ అకౌంట్‌గా ఉన్న దినకర్ ఆర్థిక తోడ్పాటు అందించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఇలా ఆధ్యా త్మిక కార్యక్రమాలలకు దినకర్ చేయూతనివ్వటం హర్షించదగ్గ విషయమని అన్నారు. దినకర్ మాట్లాడుతూ తాను పుట్టిన ఊరు కి ఏదోఒకటి చేయాలనే ఉద్దేశ్యంతో వినాయక చవితిని పురస్కరించుకొని విగ్రహాలను అందజేస్తానని భవిష్యత్తులో మరెన్నో సేవా కార్య క్రమాలు చేపడతానని చెప్పారు.ఈ కార్యక్రమం లోస్థానిక నేతలు రాజా రెడ్డి,రహంతుల్లా, సిరాజ్ అలియాస్ షా హూర్ , శ్రీనివాస వర్మ,రమణ మోహన తదితరులు పాల్గొన్నారు.

## మానవత ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణీ



సుండుపల్లె మేజర్ న్యూస్ మానవతా సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను సాయంత్రం ఐదు గంటల నుండి మండల ప్రాథమిక పాఠశాల టి సుండుపల్లి నందు ఉచితంగా గ్రామ ప్రజలందరికీ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ అధ్యక్షులు మహబూబ్ బాషా కార్యదర్శి హరికుమార్ సీనియర్ సభ్యులు డైరెక్టర్ అయినటువంటి రవీంద్రనాథ్ రెడ్డి భీమ్లా నాయక్ అమృనాయక్ నాగేశ్వర నరసింహ సూరి పాల్గొన్నారు

# పర్యావరణ హితం కోసం గ్రీన్ హార్ట్ సంస్థ కృషి అమోఘం

## – మదనపల్లె శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషా



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ, మదనపల్లె గ్రీన్ హార్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణాన్ని కాపాడటానికి మట్టి వినాయక విగ్రహాలనే పూజిద్దామనే నినాదంతో మట్టి విగ్రహాలు మొక్కలు పంపిణీ చేశారు. శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ నందు జరిగిన విగ్రహాల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరయ్యారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ,మత సామరస్యానికి నిదర్శ నంగా జరుపుకొనే వినాయక చవితి పండుగ ప్రతి కుటుంబంలోను సంతోషాన్ని నింపాలని కోరుకొంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రీన్ హార్ట్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రకృతి హితం కోసం మట్టి వినాయకుడిని,పూజించి పర్యావర ణాన్ని రక్షిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో త్యాగరాజు, వెంకట రమణా రెడ్డి, రామ్మూర్తి నాయుడు, రామకృష్ణ, భాస్కర్, బొమ్మిశెట్టి పురుషోత్తం,ఆదెప్ప,రెడ్డి రాయల్, సిద్దార్థ, ప్రభాకర్,లక్ష్మీనారాయణ, నారాయణ స్వామి, చలపతి, శ్రీనివాస నాయుడు, గిరి, ఎన్95 అధినేత మోహన, శ్రీనివాసులు యాదవ్, రామిశెట్టి (కమలామ్రి) కృష్ణ, జి.వి. నాయుడు, వెంకటేష్, నాగరాజు పాల్గొన్నారు.

# మంత్రి చొరవతో తాగునీటి సమస్య పరిష్కారం



రామాపురం మేజర్ న్యూస్: రామాపురం మండలం గువ్వలచెరువు గ్రామం, యానాద కాలనీలో కొంతకాలంగా తాగునీటి సమస్యతో గ్రామస్తులు ఇబ్బంది పడుతుం డడం తో గ్రామస్తులు ఈ విషయాన్ని రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన మంత్రి ప్రత్యేక నిధులు తో ఆ గ్రామానికి బోరు వేయించడం జరిగింది. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజక వర్గంలో మొదటి విడత నీటి సమస్య అధికంగా ఉన్న గ్రామాలను గుర్తించి ఆ గ్రామాలకు నియోజకవర్గ వ్యాప్తంగా బోర్లు వేయించి నీటి ఎద్దడిని పరిష్కారం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. తన సొంత నిధులతో బోరు వేసి తమ దాహార్తిని తీర్చిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి గ్రామప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు

# భూ సమస్యలు పరిష్కరించాలి



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ ఒంటిమిట్ట మండలం నరవకాటిపల్లి గ్రామంలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని మండల తెలుగుదేశం పార్టీ మాజీ మైనార్టీ అధ్యక్షుడు ఎస్. గఫార్ రహమాన్ శుక్రవారం తాసిల్దార్ రమణమ్మతో అన్నాడు ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో రమణమ్మకు గ్రామంలోని భూ సమస్యలపై వినతి పత్రం సమర్పించి గ్రామంలో ఉన్న భూ సమస్యలపై దృష్టి సారించి వెంటనే పరిష్కార మార్గం చూపాలని ఆమెను కోరడం జరిగింది. అంతేకాకుండా ఆ గ్రామంలో నిరుపేదలు ఎక్కువగా ఉన్నారని ఉండడానికి ఇల్లు లేక వ్యవసాయం చేసుకునేందుకు భూములు లేక ఇబ్బందులు పడుతు న్నారని వారిని గుర్తించి సర్వే చేయించి ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు కేటాయించి భూము లు లేనివారికి భూములను ఇప్పించి వారి కుటుంబాలను ఆదుకోవాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైల్వే కాలనీ గ్రామస్తులు గోవిందు, వెంకటయ్య ,సుబ్బయ్య ఉన్నారు.

# మతసామరస్యాన్ని చాటిన హెల్పింగ్ మైండ్స్ బృందం

## ఉచితంగా 500 మట్టి వినాయక ప్రతిమలు,మొక్కలు పంపిణీ



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : మదనపల్లి ముఖ్య కేంద్రంగా సేవా కార్యక్రమాలతో ఆధ్యాత్మికను పెంచుతూ మత సామరస్యంతో హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో 500 మట్టి వినాయకుల ప్రతిమలు, 500 మొక్కలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలతో పాటు ఆనవాయితీగా ప్రతి సంవత్సరం మట్టి వినాయకుల ప్రతిమలు, మొక్కలు పంపిణీ చేస్తూనే,వారు పంపిణీ చేసిన మట్టి వినాయకుడిని పూలకుండీలోనే నిమజ్జనం చేయాలని ప్రజలను కోరారు. ఆ బొజ్జ గణపయ్య ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు అన్నం ప్రదీప్, భాగ్యమ్మ, మాలతి, రెడ్డి, బాచి, సైదు, సమీర్, ఇలియాజ్, గోకుల్, సాయి పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను వదలని భూకబ్జాదారులు...?

## ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన భూ కబ్జా...!

## సచివాలయానికి కొద్ది వేటు దూరంలో భూ ఆక్రమణ



సుండుపల్లి మేజర్ న్యూస్ సుండుపల్లి మండలం పెద్దనేని కాల్వ గ్రామ పంచాయతీ సచివాలయ సమీపం లోని సర్వేనెంబర్ 497లో గల భూమిని కబ్జా చేసిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పేదల ఇంటి నిర్మాణం కోసం ఇచ్చిన సర్వే నెంబర్లు గల భూమిని అదే గ్రామానికి చెందిన వ్యక్తి భూమిని కబ్జా చేసి ఆక్రమిం చుకున్నారు.

**సుండుపల్లి మండల కేంద్రంలోనే కాదు గ్రామాల్లో కూడా భూకబ్జాలు**

గత ప్రభుత్వానికి అండదండలుగా నిలిచిన వ్యక్తులే ప్రస్తుత ప్రభుత్వం అధికారం చేపడుతుందని గ్రహించి పార్టీలో చేరి పేద ప్రజలకు అందవలసిన భూమిని కబ్జా చేయడం ఎంతవరకు సబబు అని పెద్దినేని కాలువ గ్రామపంచాయతీ ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వ అధికారులు బోర్డులు నాటిన ఆగని భూకబ్జాలు**

సర్వేనెంబర్ 497లో గల భూమి ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు నల్ల బోర్డులు నాటి పెద్ద పెద్ద అక్షరాలతో ప్రభుత్వ భూమి అని దీన్ని ఎవరు ఆక్రమించకూడదని అని రాసిన లెక్కచేయకుండా ప్రభుత్వ అధికారులను మాటలను ధిక్కరిస్తూ కబ్జాలకు పాల్పడుతున్నారు.

**చరవాణిలో స్పందించని గ్రామ రెవెన్యూ అధికారి**

సర్వే నెంబర్ 497 భూ కబ్జా ఆక్రమణ పై వివరణ కొరకు చరవాణిలో సంప్రదించగా సమాధానము ఇవ్వని గ్రామ రెవెన్యూ అధికారి.

# మట్టి వినాయకుడిని పూజించండి

## జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: మట్టి వినాయక విగ్రహాలను వాడి పర్యావరణ పరిరక్షించుకోవాలని జనసేన రాష్ట్ర కార్యదర్శి రైల్వే కోడూరు జనసేన ఇంచార్జ్ తతంశెట్టి నాగేంద్ర ప్రజలకు పిలుపునిచ్చారు మట్టి విగ్రహం వాడడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చు అని చెరువులను కూడా కాపాడుకోవచ్చు అని అన్నారు విగ్రహం నిమజ్జనం చేసేటప్పుడు కెమికల్స్ తో కూడిన విగ్రహాలను చెరువుల్లో వేయడం ద్వారా చెరువులో నీరంతా కలిసితమై విషపూరితంగా మారుతుందని అన్నారు ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాన్ని ఉపయోగించి ప్రకృతిని పరిరక్షించుకోవాలన్నారు ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు

# సేవా కార్యక్రమాల్లో ఆణిముత్యం డాక్టర్ శంకారపు స్వాతి




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ధాత్రి ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఎంతోమందికి ఆపన్న హస్తం అందిస్తున్న డాక్టర్ శంకారపు స్వాతి చక్రపాణి సేవా కార్యక్రమాల్లో నిజమైన స్వాతిముత్యమని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రశంసించారు. పట్టణంలో 20 అక్షరధాత్రి స్టడీ సెంటర్లని నెలకొల్పి తద్వారా 500 మంది పేద పిల్లలకుపైగా ఉచిత ట్యూషన్ ప్రారంభించిన డాక్టర్ స్వాతి చక్రపాణిని ఎం.వి.ఆర్ కళ్యాణమండపం నందు జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు షాజహాన్ బాషా శాలువా తో సన్మానించి, జ్ఞాపికను అందించి సత్కరించారు.అతిచిన్న వయసులోనే ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్న స్వాతి నిజమైన ఆణిముత్యం అని కొనియాడారు. 500 మంది విద్యార్థులకు గాను ఉపాధ్యాయులను నియమించి ఉచితంగా ట్యూషన్లు చెప్పడం,ఇటీవలే వృద్ధుల కోసం ఆనంద నిలయం ఏర్పాటు చేసి వారి ఆలనా పాలన చూడడం అభినందనీయమన్నారు.భవిష్యత్తులో ధాత్రి ఫౌండేషన్ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని స్పష్టం చేశారు.అనంతరం డాక్టర్ స్వాతి చక్రపాణి మాట్లాడుతూ ఇంతమంది పెద్దల మధ్య ఎమ్మెల్యే చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, మరింత సేవ చేసే శక్తి లభించిందని ఆనందం వ్యక్తం చేశారు. సేవా కార్యక్రమాలలో తనకు సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

# గణేశుడి ఆశీస్సులతో ప్రజలు ఆనందంగా జీవించాలి

## టిడిపి నాయకులు కంచి లోకేష్ రెడ్డి



బి.కొత్తకోట,మేజర్ న్యూస్:గణేషుడి ఆశీస్సులతో తంబళ్లపల్లి నియోజకవర్గం ప్రజలు ఆనందంగా జీవించాలని టిడిపి నాయకులు కంచిలోకేష్ రెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ముందుగా నియోజకవర్గ ప్రజలకు టిడిపి ఇంచార్జి దాసిరిపల్లి జయచంద్రా రెడ్డి తరపున వినాయక చవితి శుభాకాం క్షలు తెలియజేస్తున్నానన్నారు. వినాయక చవితిని ప్రతి ఏడాది నియో జకవర్గం ప్రజలు వైభవంగా జరుపు కోవడం ఆనవాయితీ అన్నారు.ఈ ఏడాది వినాయక చవితి పర్వదినం ఎంతో విశిష్టమైందన్నారు.

# వరద బాధితులకు ఆపన్న హస్తం

## ఆదిత్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో విరాళాల సేకరణ




బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : విజయవాడ వరద బాధితుల కోసం విరాళాలు సేకరణ కార్యక్రమానికి ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎల్.ప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. వరద బాధితులకు విరాళం సేకరణలో భాగంగా శుక్రవారం కళాశాల విద్యార్థులు ఉపాధ్యాయులు బృందం స్థానిక రంగసముద్రం రోడ్డు నుంచి నగర పంచాయతీ మీదుగా దిగవ బస్టాండ్,జ్యోతి చౌక్ వరకు ర్యాలీ నిర్వహించి విరాళాలు సేకరించారు. ఆదిత్య కాలేజ్ ఆధ్వర్యంలో విరాళాలు సేకరణకు శ్రీకారం చుట్టిన కళాశాల ప్రిన్సిపల్ ఎల్.ప్రసాద్,విద్యార్థులని స్థానిక ప్రజలు అభినందించారు.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా విజయవాడ,కోస్తా జిల్లాల్లోని పలు గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కు కున్నాయని వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని పిలుపునిచ్చారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎస్. రాధాకృష్ణ



పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండలం తిప్పాయపల్లె ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఎస్ రాధాకృష్ణ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైనారు. కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా మెమెంటో, శాలువాతో సత్కరించడం జరిగినది. ఇతను 1998 సంవత్సరం డీఎస్సీ బ్యాచ్‌కి చెందిన వ్యక్తిగా 26 సంవత్సరాలు సర్వీస్ కలిగి మండలంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు. మండల యూటీఎఫ్ తరపున అధ్యక్షుడుకి సాంబశివరావు,ప్రధాన కార్యదర్శి ఎస్.వి.రమణ సిపిఎస్ కన్వీనర్ రమణమూర్తి, నాయకులు వరదా రెడ్డి, శంకరయ్య, విశ్వనాథ్, రాగాల శ్రీనివాస రావు శుభాకాంక్షలు తెలియజేశారు.

# బిజెపి సభ్యత్వాన్ని సద్వినియోగం చేసుకోండి



ఓబులవారివల్లి మేజర్ న్యూస్: పార్లమెంటు నాయకులు సాయి లోకేష్ రైల్వే కోడూరు నియోజకవర్గ నాయకులు గడ్డం చెంగల్ రాజు నేతృత్వంలో సెప్టెంబర్ 2న ప్రారంభించిన బిజెపి సభ్యత్వం నియోజ కవర్గంలో నిర్వహించడం జరుగుతుందని ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకుని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలన్నారు ప్రజలందరికీ వినా యక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బ్రహ్మంగారిమఠం లోని మత్స్యకారులకు మార్కెటింగ్ కోసం స్థలం కేటాయించాలి

### బెస్త సంఘం నాయకులు బోలా శ్రీనివాసులు డిమాండ్



బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ : బ్రహ్మసాగర్ లో చేపలు పట్టి అమ్ముకొని జీవనం సాగించే మాస్త్యకారులకు మార్కెటింగ్ చేసుకొనుటకు 15 సెంట్లు స్థలం కేటాయించాలని ఫిష్ డిపార్ట్మెంట్ కి చెందిన జిల్లా డైరెక్టర్ (డిడి) కె.శాంతి ని బెస్త సంఘం నాయకులు బోలా శ్రీనివాసులు కోరారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు బోలా శ్రీనివాసులు మాట్లాడుతూ,బ్రహ్మసాగర్ లో చేపల వేట చేసుకునేందుకు స్థానికంగా ఉన్న మత్సకారులకు గతంలో 37 మందికి ప్రభుత్వం లైసెన్సలు మంజూరు చేయగా, ఇంకా 30 మంది లైసెన్స్ ల కోసం దరఖాస్తులు చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. స్థానికంగా ఉన్న మత్సకారులు మార్కెటింగ్ చేసుకునేందుకు స్థలం లేక ఎవరి ఇంటివద్దనే వారు చేపల వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు.మత్సకారుల జీవనంకోసం గతంలో 15 లక్షల చేపపిల్లలను బ్రహ్మసాగర్ లో వదలడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి బ్రహ్మసాగర్ లో చేపల వేట చేసుకునేందుకు కొత్తవారికి లైసెన్స్‌లు మంజూరు చేసి,మార్కెటింగ్ చేసుకునేందుకు స్థలం కేటాయించాలని ఆయన అధికారులను కోరినట్లు తెలిపారు.

## ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణ ప్రజలకు జిల్లా ప్రజలందరూ ఆహ్లాదకరమైన వాతావరణంలో వినాయక చవితి పండుగ జరుపుకోవాలని టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ చతుర్థి లేదా వినాయక చవితి. ఈ పండుగ హిందువులకు ఎంతో ముఖ్యమైనది. గ్రామాలు, పట్టణాలు అన్న తేడా లేకుండా అంగరంగ వైభవంగా ఈ పండుగను నిర్వహించుకుంటారు. పార్వతీ పరమేశ్వరుల కుమారుడైన వినాయకుడి పుట్టినరోజునే వినాయక చతుర్థిగా నిర్వహించుకుంటారు. ఏటా భాద్రపద మాసం శుక్ల చతుర్థి సమయంలో వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ప్రతి ఇంట్లోను వినాయకుడు కొలువుదీరుతాడు. అదరూ తమ స్థాయికి తగ్గట్టు నైవేద్యాలతో, పూలు, పండ్లతో, ధూప దీపాలతో పూజించి ఆశీస్సులను పొందాలని కోరుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

## విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయాలి
## వినాయకుని విగ్రహాలను మట్టితోనే తయారు చేసి పూజించాలి



కలసపాడు, మేజర్‌న్యూస్ : నేటి సమాజంలో చదువుతున్న విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు అనేక నమూనాలు విద్యార్థులతో చేయించాలని పాఠశాల ప్రిన్సిపల్ ప్రభావతి తెలిపారు. శుక్రవారం నాలుగో తరగతి విద్యార్థులకు ఇచ్చిన ప్రాజెక్టు వర్క్ లో భాగంగా విద్యార్థుల్లో ఉన్న జ్ఞానాన్ని, ఆ సత్యాన్ని గ్రహించి ఉపాధ్యాయులకు వారికి అనుకూలమైన విధంగా సలహాలు సూచనలు ఇస్తూ విద్యార్థులను అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోవాలని ఆమె తెలిపారు. అలాగే వినాయక చవితి సందర్భంగా విద్యార్థులు విగ్రహాల వద్ద జాగ్రత్తలు పాటించి చెరువులలో కుంటలలో కి వెళ్లకుండా తల్లిదండ్రులు బాధ్యతగా ఉండాలని తెలిపారు. గ్రామాలలో వినాయకుని మట్టితో తయారు చేసినవి మాత్రమే ఉపయోగించాలని అన్నారు. దీని ద్వారా వాతావరణ కాలుష్యాన్ని చాలావరకు నివారించవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు సహాయం

### ఎమ్మెల్సీకి చెక్కును అందజేసిన దేవస్థానం రిటైర్డ్ ఇఓ



వేంపల్లె, మేజర్‌న్యూస్: విజయవాడ వరద బాధితుల కోసం రూ. 55 వేలను సహాయం అందజేశారు. ఈమేరకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చేతుల మీదుగా శ్రీలక్ష్మి వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం రిటైర్డ్ ఇఓ ప్రతాప్ చెక్కును అందించారు. తన వంతుగా వరద బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించాలని రిటైర్డ్ ఇఓ కోరారు. ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వరద బాధితులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని, దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రిటైర్డ్ ఇఓ వరద బాధితులకు సాయం అందించడం హర్షణీయమన్నారు. ఎమ్మెల్సీతో పాటు దైవస్థానం మాజీ ఛైర్మన్ జీవి రమణ, టిడిపి నాయకులు దేశం సుబ్బారెడ్డి, పోతిరెడ్డి శివ ఉన్నారు.

## కేజీబీలో విద్యార్థినిలకు వక్తృత్వ పోటీలు



వల్లూరు మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని కస్తూర్బా పాఠశాలలో ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగిందని కేజీబీ ప్రిన్సిపాల్ నసీం మునిషా అన్నారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థినిలకు నీటి సమస్యలు పరిష్కారాలు మానవ జీవన సరళిలో నీటి ప్రాముఖ్యత అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు, ఆటల పోటీలలో గెలుపొందిన జూనియర్స్ లలో మొదటి బహుమతి ఎస్ జాహ్నవి 8వ తరగతి, రెండవ బహుమతి ఏ కావ్య 8వ తరగతి, మూడవ బహుమతి ఎన్ దివ్య 6వ తరగతి, అలాగే సీనియర్స్ లలో మొదటి బహుమతి జె జాహ్నవి పదవ తరగతి, రెండవ బహుమతి కె మణిశ్వని పదవ తరగతి, మూడవ బహుమతి ఎం మణివీణ పదవ తరగతి వీరికి బహుమతులు అందజేసిన ఏకలవ్య ఫౌండేషన్ ఉమ్మడి రాష్ట్రాల సీఈఓ మధుకర్, ఎఫ్ఈసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, విద్యా వాహిని కోఆర్డినేషన్ వెంకట సుదర్శన్ లు బహుమతులు ఇవ్వడం జరిగిందన్నారు, విద్యార్థినిలకు చదువుతోపాటు ఆటలు కూడా అవసరమన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఏకలవ్య ఫౌండేషన్ సభ్యులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు..

## ఈ పంట ఈ కే వై సీ ని పరిశీలించిన వ్యవసాయ అధికారి జిపి ఓబులేసు



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: మండలం లోని రంపతాడు మొయిలా కాల్వ గ్రామంలో శుక్రవారం వ్యవసాయ అధికారి జిపి ఓబులేసు ఈ పంట ఈకెవైసిని పరిశీలించారు వాటి గురించి క్షేత్ర స్థాయి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు మండలంలో ఇప్పటివరకు వరి, వేరుశనగ, పత్తి,కొర్ర, కంది, ఆముదము, మినుము పంటల గూర్చి అడిగి తెలుసుకున్నారు సెప్టెంబర్ 16 లోగా ఈకేవైస్ పూర్తి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు అశోక్ కుమార్, సుధీర్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ అవినాష్ రెడ్డి




పులివెందులఅర్బన్, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణ ప్రజలకు జిల్లా ప్రజలందరూ ఆహ్లాదకరమైన వాతావరణంలో వినాయక చవితి పండుగ జరుపుకోవాలని టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ చతుర్థి లేదా వినాయక చవితి.. ఈ పండుగ హిందువులకు ఎంతో ముఖ్యమైనది. గ్రామాలు, పట్టణాలు అన్న తేడా లేకుండా అంగరంగ వైభవంగా ఈ పండుగను నిర్వహించుకుంటారు. పార్వతీ పరమేశ్వరుల కుమారుడైన వినాయకుడి పుట్టినరోజునే వినాయక చతుర్థిగా నిర్వహించుకుంటారు. ఏటా భాద్రపద మాసం శుక్ల చతుర్థి సమయంలో వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ప్రతి ఇంట్లోను వినాయకుడు కొలువుదీరుతాడు. అదరూ తమ స్థాయికి తగ్గట్టు నైవేద్యాలతో, పూలు, పండ్లతో, ధూప దీపాలతో పూజించి ఆశీస్సులను పొందాలని కోరుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

## అంగన్వాడి ఉద్యోగలకు దరఖాస్తు చేసుకోండి సిడిపిఓ వసంత భాయి

కమలాపురం మేజర్ న్యూ: కమలాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడి ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చని సిడిపిఓ వసంత బాయి తెలిపారు ఆమె ఇచ్చిన సమాచారం మేరకు కమలాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో కమలాపురం టౌన్‌లో 14 వ వార్డు ఒకటవ సెంటర్లో ఆయా పోస్టు ఖాళీగా ఉందని ఆ పోస్టుకు అర్హత కలిగిన ఎస్సీ మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు వల్లూరు మండలంలోని కొప్పోలి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం మెయిన్ లో ఆయా పోస్ట్ ఖాళీగా ఉందని ఈ పోస్టుకు బీసీ ఏ మహిళ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. చిన్నపుత్త గ్రామంలో అంగన్వాడి కేంద్రం నందు ఆయా పోస్టుకు బీసీ సీ మహిళ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు వీరపునాయుని పల్లి మండలం తంగేడుపల్లి ఆర్ ఆర్ కాలనీలో ఎస్సీ మహిళ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు నేల తిమ్మాయపల్లి అంగన్వాడి కేంద్రంలో ఎస్టీ మహిళ వెల్దుర్తి అంగన్వాడి కేంద్రంలో ఆయా పోస్టుకు ఓసి మహిళ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు పైన తెలిపిన ఖాళీలకు దరఖాస్తు చేసుకోవాలని అందులో పదవ తరగతి పాస్ అయిన మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు 1-7- 2024 వ తేదీ నాటికి 21 సంవత్సరం నుండి 35 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలన్నారు దరఖాస్తులు 17-9-2024 సాయంత్రం ఐదు గంటల లోపల కమలాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సమర్పించాలన్నారు పూర్తి వివరాల కోసం కమలాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో తెలుసుకోవచ్చన్నారు

## జాతీయ విపత్తుగా ప్రకటించి రాష్ట్రాన్ని ఆదుకోవాలి

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: విజయవాడ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి రాష్ట్రాన్ని ఆదుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విజయవాడ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గుండె లాంటిదని, సాంస్కృతిక రాజధాని అన్నారు. బుడమేరు, కృష్ణమ్మ వరద, కొండచరియలు విరిగి పడడంతో విజయవాడకు కనీవినీ ఎరుగని నష్టం వాటిల్లిందన్నారు. విపత్తు కారణంగా ప్రాణనష్టం, పంటనష్టం జరిగిందని, పశువులు, కోళ్లు మృత్యువాత పడ్డాయన్నారు. 3756 కిలోమీటర్ల మేర రోడ్లు దెబ్బతిన్నాయని, 73 చెరువులకు గండ్లు పడ్డాయన్నారు. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ చౌహాన్ పర్యటించారని, జలప్రళయం అని ఆయనే చెప్పారన్నారు. మళ్లీ సాధారణ స్థితికి రావాలంటే భారీస్థాయిలో నిధులు కావాలన్నారు. కేంద్రం వెంటనే రూ. 5 వేల కోట్లు విడుదల చేయాలని కోరారు.

## గ్రామాలలో పారిశుద్ధ్యం పై దృష్టి సారించాలి

### మైదుకూరు ఎంపీడీవో లక్ష్మీదేవి



మైదుకూరు, మేజర్‌న్యూస్: మైదుకూరు మండలం వనిపెంట గ్రామ పంచాయతీ పరిశీలించి పారిశుధ్యం నిర్వహణపై నిర్లక్ష్యం ఉండకూడదని ఎంపీడీవో పి. లక్ష్మీదేవి అన్నారు. పారిశుధ్యం నిర్వహణపై గ్రామ పంచాయతీ కార్యదర్శులు హేమరపాటుగా ఉండకూడదని నిర్లక్ష్యం విడి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేందుకు ప్రజలతో కలిసి భాగస్వాములు అయ్యేవిధంగా చూడాలన్నారు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమం కల్పించాలన్నారు వర్షకాలంలో ప్రధాన కూడళ్ల వద్ద ఇంటి పరిసరాలు మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు గ్రామాల్లో మురుగునీటి కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ వర్షపు నీరు నిలువ లేకుండా తొలగించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, విస్తరణ అధికారి సుధాకర్ తోపాటు గ్రామ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీచైతన్యలో ముందస్తు వినాయక చవితి



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ముందస్తు వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. శుక్రవారం కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ వేషధారణలతో నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ పండుగలు మానవ జీవితంలో అంతర్భాగం అన్నారు. వినాయక చవితి సందర్భంగా పర్యావరణ హితం కోసం మట్టితో చేసిన గణపతులు ఉంచడం ఎంతో అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో పండుగ చేసుకోవాలని కోరారు. అనంతరం పండగ విశిష్టపై విద్యార్థులకు వివరించారు. అలాగే గణపతి విగ్రహా తయారీ పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బి.చైతన్ రెడ్డి, బి.చైతన్యరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక పాలసీని పారదర్శకంగా అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)



చేసేందుకు ప్రభుత్వం విశేష కృషి చేస్తానన్నారు. ఆర్థికంగ ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ సీఎం నారా చంద్రబాబు నాయుడు గారు ఇంత గొప్ప సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నందుకు ప్రతి ఒక్కరు ఆయనకు కృతజ్ఞతలు తెలపాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాకు సంబంధించి రాజంపేట మండలం చెయ్యేరు నది వద్ద బోడుకుంటపల్లిలో మూడు ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రీచ్ ఒకటిలో 2.28 లక్షల మెట్రిక్ టన్నులు, రీచ్ రెండులో 95,700 మెట్రిక్ టన్నులు, రిచ్ మూడు లో 1.92 లక్షల మెట్రిక్ టన్నులు మొత్తంగా 5.15 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు. ఇసుక సరిపడాలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఇసుక టీచర్ ఏర్పాటు చేసి ఇసుక సమస్యను పూర్తిగా నివారించడం జరుగుతుందన్నారు.

## ఆక్రమణకు గురైనటువంటి భూములన్నిటిని రెవెన్యూ వాళ్లు స్వాధీనపరచుకోవాలి




గోపవరం మేజర్‌న్యూస్: బద్వేల్‌లో ఆక్రమణకు గురైనటువంటి భూములన్నిటిని రెవెన్యూ వాళ్లు స్వాధీన పరుచుకొని వికలాంగులకు మూడు సెంట్లు నుండి ఐదు సెంట్ల వరకు ఇంటి స్థలం కేటాయించడంతోపాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని వికలాంగుల హక్కుల రాష్ట్ర సమితి రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో చుట్టూ ఉన్న ప్రభుత్వ భూమిని భూకబ్జాదారులు స్వాధీన పరుచుకొని సొమ్ము చేసుకొని హుందాగా తిరుగుతా ఉంటే ప్రభుత్వం మరి ఏం చేసిందని ప్రశ్నించారు భూమిని విడిపించడం మరియు ప్రత్యేక బోర్డులను ఏర్పాటు చేసి భూమిని కాపాడటం రెవెన్యూ బాధ్యత కాదా అన్నారు మరి కాపాడినటువంటి భూమిని పేదలైన బడుగు బలహీన వర్గాలకు వికలాంగులకు ముఖ్యంగా ఇవ్వాలని తెలిపారు. బద్వేల్ లో దాదాపు ప్రభుత్వం గుర్తించిన వాళ్ళు గుర్తించని వాళ్ళు సుమారు వెయ్యి మందికి పైగా వికలాంగులు ఉన్నారు వారి ఉండటానికి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వ కార్యకలాపాలను సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలంటే సభా భవనం లేనటువంటి పరిస్థితి ఉంది ఎంపీ నిధులు కింద సభా భవనం కట్టించాల్సినటువంటి బాధ్యత ప్రభుత్వం పైనే ఉంది అందుకు రెవెన్యూ వాళ్లు దానికి కార్యరూపం దాల్చాలని తెలిపారు. రాబోవు ఎన్టీఆర్ గృహాలలో వికలాంగులకు ప్రాధాన్యతగా ఇల్లు కట్టించి ఇంటి పట్టాలు ఇవ్వాలని తెలిపారు అలాగే గతంలో తొలగించబడిన అంత్యోదయ కార్డులను పునరుద్ధించాలి. బద్వేలు చుట్టూ ఉన్నటువంటి విలువైన భూములను చెరువులను కుంటలను చివరకు మోరీలను కూడా సైతం ఆక్రమించి ఆ స్థలాన్ని స్వాధీనపరచుకొని వికలాంగులకు ఉండటానికి అవకాశం కల్పించాలని నివాస స్థలాలకు కేటాయించి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలిపారు గత ప్రభుత్వం లో జరిగిన అన్యాయాలను మరియు ప్రభుత్వం న్యాయపరంగా ముందుకు తీసుకు పోవడం కోసం అవసరమైతే తెలుగుదేశం జనసేన బిజెపి నాయకుల దృష్టికి తీసుకుపోయే దానికి వెనుకాడమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో ఏరియా అధ్యక్షులు బాలరాజు, పట్టణ అధ్యక్షులు చింతకుంట రఫీ, మహిళ వికలాంగుల సంఘం కన్వీనర్ నాగమణి, సలహాదారులు మురళి తదితరులు పాల్గొన్నారు

## మట్టి ప్రతిమలను పూజిద్దాం - పర్యావరణం కాపాడుకుందాం

### విఘ్నాలు తొలిగి విజయాలు చేకూరాలని ఆకాంక్ష ఎస్పీ హర్షవర్ధన్ రాజు



కడప మేజర్‌న్యూస్ క్రైమ్: వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి, మీడియా మిత్రులకు ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని. అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలషించారు. వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా... ఆనందంగా నిర్వహించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మట్టి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు కోరారు.

## వినాయక ప్రతిమల పంపిణి



కడప ఐటిఐ మేజర్‌న్యూస్ : కడప నగరంలో శుక్రవారం కమిషనర్ వై.ఓ. నందన్ గారి ఆదేశాల మేరకు, అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం ఎకో ఫ్రెండ్లీ ఉద్దేశంతో కడప నగర పాలక సంస్థ ఆఫీస్‌లో సిబ్బందికి, ప్రజలకు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణానికి హాని లేకుండా ఉత్సవాలను జరుపుకోవడానికి ఈ కార్యక్రమం ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం, సిటీ ప్లానర్ సూరజ్ కుమార్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచితంగా గణపతి మట్టి విగ్రహాలు పంపిణీ



కడప ఏడురోడ్లు మేజర్‌న్యూస్: వినాయక చవితిని పురస్కరించు కుని శుక్రవారం పోతుల చిన్న ఓబుల రెడ్డి, కంచమ్మ, సరస్వతమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గణపతి మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కడప నగరం స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచి వద్దగల పోతుల పివిఆర్ గ్రాండ్ ఇన్ వద్ద సంస్థ ఛైర్మన్ పోతుల వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి డా. వల్లూరు బ్రహ్మయ్య, జిఎస్‌టి అసిస్టెంట్ కమిషనర్ మోరంరెడ్డి వేణుగోపాల్ రెడ్డిలు అతిథులుగా హాజరై 500 గణపతి మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. పండుగలు పవిత్రమ్మైన, ప్రశాంతమ్మైన వాతావరణంలో జరుపుకోవాలని సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగ ప్రతిష్ట నిలిపేలా సర్వమత ఐక్యతను చాటేలా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఇంటాక్ కన్వీనర్ లయన్ కె. చిన్నప రెడ్డి, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటి ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్ధన రాజు, లయన్స్ పూర్వ అధ్యక్షులు డా. ఆర్. రంగనాథ రెడ్డి, జిఎస్‌టి ఆఫీసర్ కె. గంగన్న, కె. రాఘవేంద్ర వర్మ, గొబ్బూరి కోటేశ్వర రావు, రమణా రెడ్డి, భారవి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవలో కడప నగరపాలక సంస్థ ముందంజ

కడప కార్పొరేషన్ మేజర్ న్యూస్ : కడప నగరపాలక సంస్థ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఎప్పటికప్పుడు ముందుంటుంది. ఇటీవల విజయవాడలో జరిగిన వరదలు ప్రజల జీవితాలను అల్లకల్లోలంగా మార్చేశాయి. ఈ క్రమంలో, కడప నగర పాలక సంస్థ తన సామర్థ్యాలతో ప్రజలకు సహాయం చేయడానికి ముందుకు వచ్చింది. కమిషనర్ వై.ఓ. నందన్ నాయకత్వంలో జరిగిన ఈ సహాయక చర్యలు అత్యంత సమర్థవంతంగా సాగాయి. కమిషనర్ గారు స్వయంగా వరద బాధిత ప్రాంతాల్లో పరిశీలన చేసి, అక్కడి పరిస్థితులపై ప్రత్యక్షంగా దృష్టి పెట్టారు. విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో, కడప నగరపాలక సంస్థ ప్రత్యేకంగా దోమల నివారణ చర్యలను చేపట్టింది. మురికి నీటిలో బ్లీచింగ్ చల్లడం ద్వారా ఆరోగ్య సమస్యలను నివారించడంలో ప్రముఖ పాత్ర పోషించారు. అలాగే, పెద్దల కాలువల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించడం ద్వారా నీటి నిల్వ సమస్యలు సరిగ్గా పరిష్కరించారు. కడప నగరపాలక సంస్థ ఈ చర్యలతో పాటు, వరద బాధితులకు తాగునీటి సరఫరా, మరియు తాత్కాలిక నివాస ఏర్పాట్లు, కూడా అందించారు. ఈ సేవలు అక్కడి ప్రజలకు ఎంతో ఉపశమనం ఇచ్చాయి. అధికారులు పర్యవేక్షణతో పనులను వేగంగా పూర్తి చేసి, స్థానికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయడం మానవతా ధృక్పథానికి చిహ్నంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కడప నగరపాలక సంస్థ పారిశుద్ధ కార్మికులు, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది, మరియు ఇతర సిబ్బంది మొత్తం సమిష్టిగా పనిచేశారు. వారి సాంకేతిక నైపుణ్యంతో, బాధిత ప్రాంతాల్లో వేగంగా సహాయ చర్యలు చేపట్టడం అభినందనీయమని కడప నగర ప్రజలు కొనియాడారు.

# మట్టి గణపతినే పూజిద్దాం



సిద్ధవటం మేజర్ న్యూస్ ప్రకృతికి ఏమాత్రం హాని కలిగించని రీతిలో ఉండే మట్టి గణనాథుల్ని పూజకు వినియోగించాలని సిద్ధవటం, ఎగువపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు అన్నారు సహజరంగులతో తయారు చేసిన మట్టి గణేష్ విగ్రహాలను ప్రోత్సహించి, పర్యావరణ పరిరక్షణకు పాటుపడా లని విద్యార్థులను కోరారు. చెరువులు, నదులకు నష్టం కలిగించే వ్యర్థ పదార్థాల వినియోగం తగ్గించాలని, మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దా మని పిలుపునిచ్చారు. పాఠశాల విద్యార్థులు మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలని సిద్ధపటం లో ర్యాలీ నిర్వహించారు. "మట్టి గణపతి ముద్దు- ప్లాస్టిక్ సహిత గణపతి వద్దు". "మట్టి గణపతిని పూజిద్దాం- పర్యావర ణాన్ని కాపాడుదాం", పెన్నానది జలాన్ని కలుషిత రహితంగా ఉంచుదాం"లాంటి నినాదాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు పురవీధుల్లో ప్రజల అవగాహన కోసం ర్యాలీ నిర్వహించారు

# చెకుముకి గోడపత్రాల ఆవిష్కరణ



సిద్ధవటం మేజర్ న్యూస్ విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయ డానికి జనవిజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్షలను ప్రతి సంవత్సరం నిర్వహించడం ప్రశంసనీయమని సిద్ధవటం మండల విద్యాశాఖ అధికారి విలియం రాజు అన్నారు. ఈరోజు ఆయన జెవివి మండల శాఖ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాల గోడపత్రికను ఆవిష్కరించారు. జన విజ్ఞాన వేదిక విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుటకు చెకుముకి సైన్సు సంబరాలను ప్రతి సంవత్సరం ప్రభుత్వ సహకారంతో, అనుమతితో 8,9,10 తరగతుల విద్యార్థులకు నిర్వహిస్తుందన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా కోశాధికారి సమీర్ బాష మాట్లాడుతూ ఈ పరీక్షలు పాఠశాల స్థాయిలో సెప్టెంబర్ 25న, మండల స్థాయిలో అక్టోబర్ 1న, జిల్లా స్థాయిలో అక్టోబర్ 27న రాష్ట్రస్థాయిలో నవంబర్ 9, 10 వ తేదీలలో నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ విలియం రాజు, ఎంఈఓ -2 అరుణ మేడం, జన విజ్ఞాన వేదిక జిల్లా కోశాధికారి సమీర్ బాష ,షేక్ మౌలాలి, గౌతమి, సుకన్య పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయక చర్యల్లో కమిషనర్ పి.ఆర్.మనోహర్



బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : భారీ వర్షాలకు ఏపీలోని విజయవాడ నగరం జలమయ మైంది.వరద బాధితుల సహాయక చర్యలను రాష్ట్ర ప్రభుత్వం ముమ్మరం చేసింది. ఈ నేపథ్యంలో బి.కొత్తకోట నగర పంచాయతీ కమిషనర్ పి.ఆర్ మనోహర్, ఆర్.ఐ శ్రీనివాసులు ఇంజనీర్ సందీప్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం విజయవాడలో వరద సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ పి.ఆర్.మనోహర్ మాట్లాడుతూ భారీ వర్షాల ధాటికి విజయవాడ నగరంతోపాటు వివిధ గ్రామాలలో హృదయ విదారక పరిస్థితులు నెలకొన్నాయన్నారు. సర్వం కోల్పోయి చాలామంది ప్రజలు రోడ్డున పడ్డారని,ఆ సంఘటనలు తమను కలచివేసిం దన్నారు. బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా సహాయక చర్యలు అందిస్తోందన్నారు. కావున బాధితులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

# యోగివేమన విశ్వవిద్యాలయంను సందర్శించిన శ్రీ నలంద విద్యార్థులు



సిద్ధవటం మేజర్ న్యూస్ స్థానిక శ్రీ నలంద పాఠశాల విద్యార్థులు సెప్టెంబర్ 6వ తేదీ శుక్రవారం న కడప యోగి వేమన విశ్వవిద్యాలయం నందు లలిత కళల విభాగం వారు ఏర్పాటు చేసిన చిత్రకళల ప్రదర్శనను శ్రీ నలంద చిన్నారులు సందర్శించారని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మణ స్వామి తెలిపారు. వీరు మాట్లాడుతూ నేడు నలంద పాఠశాల నుంచి 35 మంది విద్యార్థులు ఆర్ట్ గ్యాలరీ, బొటానికల్ పార్కు ఇన్సెక్టివ్ మ్యూజియంను సందర్శించడం అయినది. ఇందులో భాగంగా యోగివేమన యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ఆచార్య కే కృష్ణారెడ్డి, మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొని ఆవిభాగాల గురించి అవగాహన చేసుకోవడం ముఖ్యమని వారు అభినందించారు. లలితకళ విభాగధిపతి డా. కే. మృత్యుంజయరావు, అకడమిక్ కన్సల్టెంట్ చిన్న రాయుడు, వాసవి చిత్రాన్ని ఎలా గీయాలి ప్రతి చిత్రం వెనుక దాగి ఉన్న నిగూఢమైన అంతర్యాన్నివిద్యార్థులకు చాలా చక్కగా వివరించారని వారు తెలిపారు. కార్యక్రమంలో యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ ప్రిన్సిపల్ పి పద్మ, అకాడమిక్ కన్సల్టెంట్, చిన్న రాయుడు వెంకటేశు, వీరప్ప, పాఠశాల అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ పాఠశాల సిబ్బంది బాబు, భార్గవి విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రశాంత వాతావరణంలో వినాయక చవితిని జరుపుకుందాం

### - సీఐ రాజారెడ్డి,తహసీల్దార్ శ్రీధర్ రావు



బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : వినాయక చవితి వేడుకలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సీఐ రాజారెడ్డి,తహశీల్దార్ శ్రీధర్‌రావు పేర్కొన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం వినాయక ఉత్సవ కమిటీతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ స్థాయిలో బి.కొత్తకోటలో నిర్వహించే వినాయక నిమజ్జన ఊరేగింపు ఉత్సవాలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఉత్సవ కమిటీ బాధ్యతగా వ్యవహరించి ప్రశాంతంగా ఉత్సవాలు జరుపుకునేందుకు సహకరించాలని చెప్పారు.వినాయక ఉత్సవ కార్యక్రమాల వీడియో రికార్డింగ్ చేయిస్తామని,ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.ఎవరు గొడవలకు పాల్పడినా నిందితులతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులపై కూడా కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.అదేవిధంగా ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం సింగల్ విండో పద్ధతిలో ఆన్లైన్ ద్వారా పర్మిషన్లు తీసుకునే అవకాశం కల్పించిందన్నారు.7995095800 అనే మొబైల్ నెంబరుకు వాట్సాప్ ద్వారా హాయ్ అని సందేశం పంపి ఎన్‌ఓసి పత్రం పొందవచ్చునన్నారు.ఈ అవకాశాన్ని గణేష్ ఉత్సవ నిర్వాహకులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అన్ని శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు

## జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులుకు సతీవియోగం

### - ఎమ్మెల్యే షాహాజహాన్ బాషా పరామర్శ



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఇంట విషాదం చోటుచేసుకుంది. ఆయన సతీమణి శ్రీరామ నళిని శుక్రవారం ఉదయం అకస్మాత్తుగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా వారి నివాసానికి వెళ్లి ఆమె భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నళిని మృతి తనను దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు.ఆమె మరణం తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.శ్రీరామ రామాంజనేయులు తనకు అన్నివేళలా ఒక అన్నల అండగా నిలిచా రన్నా రు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా నన్నారు. ఎమ్మెల్యే తో పాటు పట్టణంలోని పలువురు ప్రముఖులు నళిని మృతదేహానికి నివాళులర్పించి, తమ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు రాటకొండ శ్రీనివాసులు నాయుడు, దుర్గా ప్రసాద్, సురేంద్ర రెడ్డి, ఖాజా హుస్సేనులు ఉన్నారు.

# గ్రామాలలో కానరాని పండుగ

పీలేరు మేజర్ న్యూస్ పీలేరు నియోజకవర్గంలోని ఆరు మండలాలలో 105 గ్రామాలలో వినాయక చవితి పండుగ కనపడుటలేదు. మండల కేంద్రమైన పీలేరులో మాత్రం వినాయక చవితి పూజా సామాగ్రి తో పాటు విగ్రహాల కొనుగోళ్ల సందడి నెలకొంది పీలేరు వ్యాపార కూడలి ఉద్యోగస్తులందరూ పీలేరులో స్థిరపడ్డారు. ఒక్కొక్క విగ్రహం సైజును బట్టి ఐదు వేల నుండి 50 వేల రూపాయల వరకు అమ్ముడుపోతున్నాయి కొంతమంది దాతలు మట్టి చిన్న విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. వర్ష భావ కారణంగా పంటలు ఎండిపోతున్నాయి పాడి పశువుల పై రైతుల ఆధారపడి ఉన్నారు. ప్రతి మండలంలో మారుమూల గ్రామాలలో వినాయక చవితి సందడి కనపడలేదు. తమ బిడ్డలకు కొత్త బట్టలు కొనుగోలు చేయలేని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బియ్యం పెన్షన్ పై ఆధారపడి ఉన్నారు. చెరువులు కుంటలలో చుక్కనీరు కూడా కనపడలేదు. నీటిమట్టం తగ్గుతున్నాయి. పండుగ వేళ రుచికరమైన పుష్టికరమైన ఆహారాన్ని వండి వడ్డించలేకపోతున్నారు. నియోజకవర్గంలో కరువు పూర్తిగా తాండవిస్తున్నది.

# ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌పై అవగాహన సదస్సు




రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ అన్నమాచార్య యూనివర్సిటీ, రాజంపేట నందు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మిషన్ లర్నింగ్ పై మూడు రోజులపాటు వర్క్ షాప్ నేటితో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ట్రైనర్స్, స్మైడ్ టెక్నాలజీస్ నుంచి స్నేహ లతా రెడ్డి, దినేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు డేటా సైన్స్ మిషన్ లర్నింగ్ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రస్తుత తరణంలో ఎలా అభివృద్ధి చెందుతుందో క్లుప్తంగా వివరించారు. డేటా సైన్స్‌తో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ టూల్స్ ను ఉపయోగించి విద్యార్థులచేత ప్రాక్టికల్‌గా చేయించారు. ఈ సదస్సులో వ్యవసాయంలో మొక్కల ఆరోగ్యం, వాతావరణం, డిజిటల్ సమాచారం నిర్వహణ, బ్యాంకింగ్ అప్లికేషన్, డేటా స్టోరేజ్ వంటి అనువర్తనాలు ద్వారా ఎలా అభివృద్ధి చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో అన్నమా చార్య యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎన్.మల్లికార్జునరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, సియస్ఇ హెచ్ఓడీ డాక్టర్ యమ్ సుబ్బారావు, కో-ఆర్డినేటర్ బి.నవిన్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగళ్లులో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయాలి

కురబలకోట,మేజర్ న్యూస్ : కురబలకోట మండలం,అంగళ్లు బస్టాండ్ సర్కిల్ నందు అన్నక్యాంటీన్ ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.అంగళ్లులో పోలీస్ అవుట్ పోస్ట్ ఎదురుగా జాతీయ రహదారికి పడమరవైపు, జిల్లా సహకార బ్యాంకు ఎదురుగా ఉన్న కాళీ స్థలంలో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉందని పేర్కొంటున్నారు. ప్రస్తుతం అ స్థలం ఆక్రమణకు గురైందని, ఆ స్థలాన్ని ఖాళీ చేయించి అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కారు స్కూటర్ ఢీకొని యువకుడు మృతి



రామాపురం మేజర్ న్యూస్ :

కర్నూలు చిత్తూరు 40వ జాతీయ రహదారి మండల పరిధిలోని గువ్వల చెరువు ఘాట్‌లో ఉన్న శివాలయం వద్ద శుక్రవారం స్కూటర్ ను కారు ఢీకొని రెడ్డి పీర్ (24) అనే యువకుడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడని ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు గువ్వల చెరువుకు చెందిన రెడ్డి పీర్ సాయంత్రం స్కూటీలో ఘాట్ పైకి వెళుతుండగా శివాలయం వద్దకు రాగానే కడప వైపు నుండి వస్తున్న కారు ఢీకొనడంతో స్కూటీ పై వెళుతున్న రెడ్డి పీర్ అక్కడికక్కడ దుర్మరణం పాలయ్యాడు కారు డ్రైవర్ పరారయ్యాడు సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేశారు పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

## ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకురాలికి డాక్టరేట్



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : పట్టణం సమీపంలోని పుంగనూరు రోడ్డు నందు గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగానికి చెందిన అధ్యాపకురాలు బి.జలజ కుమారికి డాక్టరేట్ లభించింది. అడ్వాన్స్ మెంటో ఇన్ డాక్యుమెంట్ సిమిలేటరీ మెజర్మెంట్, వెబ్ డాక్యుమెంట్ డెస్టినింగ్ అండ్ సెంటిమెంట్ అనాలసిస్ ఫర్ రీజినల్ లాంగ్వేజ్ డాక్యుమెంట్ : ఎ కే స్టడీ ఇన్‌అ తెలుగు అనే అంశంపై రీసెర్చ్ చేసినం దుకుగాను జేఎన్టీయూ, కాకినాడ డాక్టరేట్ అవార్డు సమర్పిం చారు. కళాశాల డైరెక్టర్. డాక్టర్ ఎస్.రామలింగరెడ్డి, ప్రెసిడెంట్ ఎన్.నాగమల్లారెడ్డి, చైర్మన్ ఆర్.రామ్మో హన్ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.సతీష్ బాబు వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు డాక్టరేట్ అవార్డు గ్రహీత బి.జలజ కుమారిని ప్రత్యేకంగా అభినందించారు.

## సీఎం సహాయనిధికి " గన్నే" రూ. లక్ష 116 అందజేత



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట టీడీపీ మండల అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య నాయుడు విజయవాడలో సంభవించిన వరదల వల్ల నష్టపోయిన వరద బాధితులను ఆదుకొనుటకు తమవంతు సహ కారంగా లక్ష 116 రూపాయలు విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ వరద బాధితులు అకాల వరదలు మూలంగా సర్వం కోల్పోయారని వారి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ అహెూ రాత్రులు కష్టపడు తున్నారని వారికి ఉడుతాభక్తిగా తమ వంతు సహకారం అందిస్తున్నట్టు తెలియజేశారు.

## ఇసుకను నాణ్యమైన రేట్లకే అందజేయాలి

### రాష్ట్ర మంత్రితో పంతగాని



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రాష్ట్రంలో కూలీలకు ఇసుక లేక ఇక్కట్లు పడుతున్న తరుణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూలీలను ఆదుకోవాలని ఉద్దేశంతో ఇసుకను ఉచితంగా అందజేసే విధానాన్ని రూపొందించారు. రాజంపేట డివిజన్ పరిధిలోని బాలరాజు పల్లి లో రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి తో రైల్వేకోడూరు టిడిపి నాయకులు రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ శుక్రవారం చర్చించి రైల్వే కోడూరు నియోజక వర్గానికి సంబంధిత ఇసుక ప్లాంటును ఏర్పాటు చేయాలని ఆయన మంత్రిని కోరినట్లు పంతగాని తెలిపారు. ప్రతికూలికి పని దక్కాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రైల్వే కోడూరు కు బాలరాజుపల్లి ప్లాంట్ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని పంతగాని అన్నారు. కాగా రానున్న రోజుల్లో ఇసుకతో కూలీలకు ఎటువంటి జాప్యం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ఉన్నతాధికారులతో చర్చించినట్లు అందుకు రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి కూలీలకు ఇసుకను అందించేందుకు సుముకుత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు కు చెందిన కస్తూరి దినేష్, మందపాటి శంకరయ్య, చిగురుపాటి శంకర తో పాటు పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైదుకూరు ఎర్ర చెరువుకు జల హారతి ఇచ్చిన ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్



మైదుకూరు, మేజర్‌న్యూస్: మైదుకూరు ఎర్రచెరువు నిండిన సంద ర్భంగా పూజలు నిర్వహించి జలహారతి ఇచ్చిన ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల మైదుకూరు ము న్సిపాలిటీలో తాగునీటికీ కూడా ఇబ్బంది ఏర్పడిందన్నారు. చెరువును నింపాలని కోరినా లెక్క చేయలేదని అందువల్లే తీవ్ర త్రాగునీటి సమస్య తలెత్తిందన్నారు. ప్రజ లకు తాగునీటి ప్రధానమని ఆరు చెరువు లకు నీటిని నింపేలా శాశ్వత జీవో తెచ్చానన్నారు. సంవత్సరంలో రెండు సార్లు ఎర్ర చెరువును నింపేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. మైదు కూరులో వంకలపై ఇల్లులు నిర్మించిన వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటా మన్నారు. గత ప్రభు త్వం చెరువులలో మట్టిని లక్షల రూపాయల ముడుపులు తీసుకుని తరలించిందన్నారు. జాతీయ రహదారిలో సర్వాయిపల్లె రోడ్డు ప్రజలకు సౌకర్యంగా ఉండేలా నిర్మించాలని అధికారుల కోరగా చేస్తామని హామీ ఇచ్చారన్నారు. శ్రీశైలం నిన్నడం వల్ల కేసి కాల్వకు నీరు వచ్చి రైతులు సంతోషంగా పంటలు వేసుకుంటు న్నార న్నారు. రైతులు సంతోషంగా ఉంటేనే దేశం ఆర్థికంగా పరిపుష్టిగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని మైదుకురు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు.

## కేజీబీవీ ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ శ్రీధర్



సుండుపల్లి మేజర్ న్యూస్ కేజీబీవీ పాఠశాలలను ఆదర్శ వంతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం సుండుపల్లె లోని కేజీబీవీ ఆదర్శ పాఠశాల, వసతి గృహాన్ని రాజం పేట సబ్ కలెక్టర్ నైదియ దేవితో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహిస్తున్న తీరుపై ఉపాధ్యా యులు, విద్యార్థినులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెసిడెన్షి యల్ పాఠశాలో ఎంతమంది విద్యార్థినిలు ఉన్నారు, అమలు చేస్తున్న మెనూ, భోజనం వసతి ఏర్పాట్ల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిను లతో ఒక సాధారణ వ్యక్తిలా మమేకమై పలు అంశాలలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని విద్యార్థినులతో కలెక్టర్ పేర్కొన్నారు. ఆయన వెంట పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

# ఉండ్రాలయ్య.. దండాలయ్యా..

### గ్రామీణ ప్రాంతాల్లో మొదలైన సందడి ...పల్లెటూళ్లకు చేరిన బొజ్జ గణపయ్యలు

### నేడు వినాయక చవితి పండుగ



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: అదిగో ఇదిగో అంటూనే ఏడాది పూర్తయింది. వినా యక చవితి పండుగ కూడా రానే వచ్చింది. వినాయక చవితి వేడుకలు అత్యంత ఉల్లా సాన్ని, ఊస్తాహాన్ని నింపుతాయి. ఇందులో నిమజ్జనం వేడుకలు భలే రంజుగా ఉంటా యి. డప్పు వాయిద్యాలతో రంగులు చల్లు కుంటూ కేరింతలు, కేకలు, నృత్యాలు వంటి వినోదలు ఎంతో ఆకట్టుకుంటాయి. పిల్లా పాపాలు మొదలుకుని పెద్దల వరకు ఈ గణేష్ ఉత్సవాలల్లో పాల్గొనడం విశేషం. ఇక ఉండ్రాలయ్య దండాలయ్యా అలాగే జై జై గణేశా.. జై కొడతా గణేశా.. వరములివ్వు బుజ్జి గణేశా ఈ పాట వింటే వినాయక చవితి పండుగ గుర్తుకు వస్తుంది. ఈ వేడు కలు గ్రామీణ ప్రాంతాల్లో మొదలయ్యాయి. ఏ పల్లె చూసినా సందడి కనిపిస్తోంది. బొజ్జ గణపయ్య ప్రతిమలు కూడా నుంచి చేరుతున్నాయి. వినాయక చవితి పండుగ వస్తోందంటే అటు పట్నం నుంచి ఇటు పల్లె వరకు ఒకటే సందడి కనిపిస్తుంది. ఈ వేడుకలను ఈదప్ప ముందస్తుగా పండుగ సామాగ్రిని చేసుకుంటున్నారు. సాధారణంగా పండుగ రోజున చలువ పందిళ్లతో ప్రత్యేక మండపాలు ఏర్పాటు చేస్తారు. ఈ దఫా మాత్రం పండుగకు రెండు మూడు రోజులు ముందుగానే మండపాలు సిద్ధం చేశారు. ప్రతిమలను కూడా వచ్చారు. పండుగ రోజున ప్రత్యేక మండపాలలో వినాయక ప్రతిమకు ప్రత్యేక పూజలు నిర్వహి స్తారు. మూడు లేదా ఐదు రోజుల తర్వాత గణేష్ నిమజ్జనంతో చవితి వేడుకలు ముగుస్తాయి. ఈ దఫా నిమజ్జనానికి నీరు కూడా పుష్కలంగా ఉంది ఇక నిమజ్జనం రోజు కోలాహలంగా ఉంటుంది. అన్ని వర్గాల ప్రజలు ఏకమై రంగులు చల్లుకుంటూ డప్పు వాయిద్యాలతో గణేష్ ఊరేగింపు కార్యక్రమం అద్భుతంగా ఉంటుంది. వినాయక చవితి పండుగ గురించి ఒక్కసారి అవలోకనం చేసుకుందాం. భారతదేశంలో ప్రసిద్ధి చెందిన పండుగలలో, వినాయక చవితి ఒకటి. ప్రధానంగా మహారాష్ట్ర, కర్ణాటక, గోవా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ప్రధాన పండుగగా గుర్తింపు ఉంది. హైదరాబాద్, కర్ణాటక ప్రాంతాల లో నిర్వహించే గణేష్ నిమజ్జనాన్ని దేశ ప్రజలందరూ ఆసక్తిగా వీక్షి స్తారు అంటే అతిశయోక్తి లేదు. ఇప్పుడు దేశంలోని ఇతర ప్రాంతాలలో కూడా గొప్ప వేడుక జరుగుతోంది పరిపూర్ణతకు మారుపేరుగా వినాయకుని పూజించడం ఆనవాయితీగా వస్తోంది. అలాగే వినా యకుడు పవిత్రతకు విజయానికి మారుపేరుగా నిలిచినట్లు శాస్త్రాలు పురాణాలు ఇతిహాసాలు చెబుతున్నాయి. అందుకే ఏ పనులు చేపట్టిన ఎటువంటి ప్రాజెక్టు చేపట్టిన విజయవంతం కావాలని విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహిస్తారు. అలాగే యజ్ఞాలు యాగాలు, క్రతువులు తలపె ట్టినా కూడా ప్రారంభం సమయంలో వినాయకుడిని పూజించడం ఆన వాయితీగా వస్తోంది. ఫలితంగా వినాయకుడే దగ్గర ఉండి ఎటువంటి తప్పిదాలు జరగకుండా తలపెట్టిన కార్యాలను విఘ్నం లేకుండా పూర్తి చేయడంలో సహాయం చేస్తారని భక్తుల నమ్మకం. అందుకే వినాయకు డిని ఆది దేవుడిగా ప్రజలు కొలుస్తారు. రంగస్థలం నాటకాలు, చెక్క భజనలు, కోలాటం వంటి కార్యక్రమాలల్లో కూడా ప్రారంభ సమ యంలో వినాయకుడిని ప్రార్థించడం జరుగుతోంది. అంతేకాకుండా వినాయకుడి గురించి శ్లోకాలు చదవడం వినడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించగలరని శాస్త్రాలు చెబుతున్నాయి. శివపార్వతుల కుమారుడైన వినాయకుడు సంవత్సరములో ఒకరోజు అతిథిగా వచ్చి పది రోజులపాటు మనతో సంతోషంగా గడిపి వెళ్తారనేది కథ వాడుకలో ఉంది అలాగే మనలను ఎటువంటి విఘ్నాలు లేకుండా ప్రతిరోజు దేవుడికి పూజ చేసే ముందు ప్రధానంగా వినాయకుడి శ్లోకం ప్రారంభించడం ఆనవాయితీగా గానే కాకుండా సంప్రదాయం గా కూడా వస్తూ ఉంది. వినాయక చవితి సందర్భంగా ప్రతిమలను కొనుగోలు చేయదలచిన వారు విగ్రహంలో ఎడమవైపున తొండం ఎడమ ఉండేలా చూసుకోవాలి. ప్రస్తుత పర్యావరణ పరిస్థితుల నేపథ్యంలో వినా యకుడి ప్రతిమను మట్టితో తయారుచేసిన వాటినే వినియోగించాలని ప్రభుత్వం కోరుతోంది. ఆదిశగా అందరూ మట్టి వినాయక ప్రతి మలను వినియోగిస్తారని ఆశిద్దాం.

## అక్రమ ఇసుకపై దాడులు



వేంపల్లె మేజర్‌న్యూస్: స్థాని క పాపాగ్నీ నది నుండి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న అక్రమదా రులపై పోలీసులు దాడులు చేశారు. దీంతో టిప్పర్, జేసిబి ని పోలీసులు స్వా ధీనం చేసుకున్నట్లు వివరాలు వెల్లడిం చారు. శుక్రవారం తెల్లవారుజామున పాపాగ్నినదిలో ఇసుకను అక్రమంగా తరలించేందుకు జేసిబి సహాయంతో టిప్పర్ ద్వారా తరలిస్తుండగా సమాచా రం అందినట్లు ఎస్సై తిరుపాల్ నాయక్ వెల్లడించారు. సిఐ సురేష్ రెడ్డి ఆదేశాల మేరకు తన సిబ్బందితో కలిసి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై దాడులు చేశామన్నారు. అలాగే జేసిబి, టిప్పర్ ను స్టేషన్ కు తరలించామని, కేసులు నమోదు చేశామని తెలిపారు. ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# ఉత్తమ సేవ పురస్కారాలు



పులివెందుల మేజర్‌న్యూస్ : జేఎన్టీయూ పులివెందుల ఆచార్యులకు యూనివర్సిటీ ఉత్తమ జాతీయ సేవా పథక కార్యక్రమ అధికారి పురస్కారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జేఎన్టీయూ అనంతపురం యూనివర్సిటీ వివిధ విభాగాలలో ఉత్తమ సేవ చేసిన వారికి ఉత్తమ సేవా పురస్కారాలను ప్రధానం చేసింది. ఈ పురస్కార సన్మానానికి జేఎన్టీయూ పులివెందుల రసాయన శాస్త్ర ఆచార్యులు, మానవీయ మరియు ప్రాథమిక శాస్త్ర విభాగాధిపతి, జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి, సార్వత్రిక మానవ విలువల నిర్వహణ అధికారి అయిన ఆచార్య శేష మహేశ్వరమ్మను వరించింది. గత దశాబ్ద కాలం నుండి ఈమె చేస్తున్న సామాజిక,పర్యావరణ సేవలకు ఈ గుర్తింపు లభించడం ఆనందదాయకం. సామాజిక అభ్యున్నతికి విద్యార్థులకు,ఉపాధ్యాయులకు 100కు పైగా అవగాహన మరియు శిక్షణ తరగతులు నిర్వహించడమే కాకుండా సమాజం పట్ల బాధ్యతాయుత పౌరులుగాను,సేవా తత్పరులుగాను తమ వంతు సేవను చేయుటకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. 20 కి పైగా రక్తదాన శిబిరాలను, రక్తదాన ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమాలను, పర్యావరణ పరిరక్షణ,సుస్థిర అభివృద్ధిపై వివిధ సందర్భాలలో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ నాకోసం కాదు మనకోసం మన భావిభారత భవిష్య అభివృద్ధి కొరకు పాటుపడతాం అని విద్యార్థులను జాగృతం చేస్తున్నారు. బావి మానవజాతి మనుగడ సుస్థిర అభివృద్ధి తోనే సాధ్యమవుతుంది. సుస్థిర అభివృద్ధి,పరిపూర్ణ విద్యా విధానము,సరైన అవగాహన, మానవ సత్సంబంధాలు, పర్యావరణ సంరక్షణతోనే సాధ్యపడుతుందని ఆచార్య శేష మహేశ్వరమ్మ అందరికీ అవగాహన చేసే దిశగా ప్రయత్నిస్తున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య అరుణ కాంతి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య సుబ్బారెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, రామేశ్వర రెడ్డి, అధ్యాపక,అధ్యాపకేతర బృందం, విద్యార్థులు అభినందనలు వ్యక్తం.

## ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి




తొండూరు మేజర్‌న్యూస్: వినాయక చవితి సందర్భంగా తొండూరు మండల వ్యాప్తంగా ఉత్సవాల నిర్వహణకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో మండ పాలను ఏర్పాటు చేశారు. పట్టణ చుట్టు పక్కల గ్రామాల ఉత్సవ నిర్వాహకులు వినాయకుడి విగ్రహాలను కొనుగోలు చేసి తరలిస్తున్నారు. ప్రజలు మామిడాకులు, అరటి బోదెలు,గరిక,చెరుకు గడలు,పండ్లు,పూలు,కొబ్బరికాయలు తదితర పూజ సామాగ్రిని కొనుగోలు చేశారు. ఎస్ఐ పెద్ద ఓబన్న ఆధ్వర్యంలో శుక్రవారం పోలీసులు శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించారు. విగ్రహాల వద్ద,ఊరేగింపు సందర్భంగా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఉత్సవాలు నిర్వహించాలని కమిటీ సభ్యులకు హెచ్చరికలు జారీ చేశారు.

## వైసిపి రాష్ట్ర నూర్‌బాషా అధ్యక్షుడికి ఘన సన్మానం



పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందుల స్థానిక నూర్ భాషా సంఘం కార్యాలయంలో రాష్ట్ర వైఎస్ఆర్సిపి అధ్యక్షులుగా నియమితులైన ఓతూరు. రసూల్ కి మైనార్టీ నాయకులు నూరుల్లాహ్ ఆధ్వర్యంలో బాణా సంచులు టపాసులు కాల్చి రాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షులు ఓతూరు రసూల్‌కి దుశాల్వాతో సత్కరించి పూలమాల తో ఘనంగా సన్మానం చేశారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ మసీదు ముత్తవళ్ళి హమీద్ నూర్ భాషా ప్రెసిడెంట్ ఫక్రుద్దీన్ మదిన జ్యువెలర్స్ ఖాదర్ బాషా ముస్లిం సోదరులు ఖలీల్ అహ్మద్ రోహిత్ చాందు కులాయప్ప డొనాల్డ్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# నిషేధంపై.. నిర్లక్ష్యం.. యథేచ్ఛగా గ్లైసిల్ విక్రయాలు



తొండూరు, మేజర్‌న్యూస్: పంటల సాగులో వినియోగించే పలు పురుగుమందులను ప్రభుత్వం నిషేధించింది. అయితే ఈ నిషేధం.. ప్రకటనలకే పరమితమైందని పలువురు రైతులు తెలిపారు. వ్యవసాయశాఖ అధికారుల నిర్లక్ష్యంతో వ్యాపారులు వాటిని యథేచ్ఛగా విక్రయిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిషేధిత పురుగు మందులను ఇతర రాష్ట్రాల నుంచి బిల్లులు లేకుండా దిగుమతి చేసుకుంటున్న వ్యాపారులు రైతులకు అంటగట్టి అధిక లాభాలను అర్జిస్తున్నారు. అధికారుల తనిఖీల్లో నకిలీ,నిషేధిత పురుగుమందులు స్వాధీనం చేసుకుంటున్నారే కాని కేసులు నమోదు చేయక పోవడంతో వ్యాపారులు షరామామూలుగా వాటిని విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కడప జిల్లా తొండూరు మండల వ్యాప్తంగా కల్తీ, నకిలీ, అనుమతి లేని,ప్రభుత్వం నిషేధించిన పురుగు మందులు మార్కెట్‌లోకి వస్తున్నాయని సమాచారం పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగడంతో ఎరువులు,పురుగు మందులు, బయోల వాడకం పెరుగుతోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని కల్తీ,నకిలీ వ్యాపారులు లాభాలు అధికంగా వచ్చే నిషేధిత,బిల్లులులేని పురుగుమందులను దిగుమతి చేసుకుని విక్రయిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలుపు మందును నివారించే గ్లైసిల్ అనే రసాయనిక పురుగు మందును నిషేధించారు. పర్యావరణానికి హాని కలుగుతుందని తయారీని నిలిపివేశారు. అయినా తొండూరు మండలం మల్లెల గ్రామంలో గ్లైసైడ్స్ కలుపు మందును యథేచ్ఛగా అమ్ముతున్నట్టు సమాచారం. **బిల్లులు లేని మందులు:** రాష్ట్ర ప్రభుత్వం సుమారు 75%-%80 బయో కంపెనీలకు అనుమతులు ఇచ్చింది. మార్కెట్‌లో సుమారు 400 బయో కంపెనీలు తమ ఉత్పత్తులను ఇతర పేర్లతో మార్కెట్‌లో అమ్ముతున్నారు. పార్సిల్ కార్యాలయాలకు వచ్చే బాక్స్‌లకు సంబంధించి ఇన్‌వాయిస్ (రసీదు)లో ఒక పేరు ఉంటుంది. బాక్స్‌లోపల మరో రకం పురుగు మందు ఉంటుంది. కొన్ని కంపెనీల నుంచి బిల్లులు లేకుండా పురుగుమందులను దళారులు కొనుగోలు చేసి విక్రయిస్తున్నారు. అధికారులు తనిఖీల్లో వాటిని గుర్తిస్తున్నారే కాని సీజ్ చేయడం లేదు. తాత్కాలికంగా అమ్మకాలను నిలిపివేస్తున్నట్లు చెబుతూ స్టాప్ సేల్స్ ఇస్తున్నారు. ఆ కంపెనీకి సంబంధించిన యజమానులు,ప్రతినిధులు,దళారులు రంగంలోకి దిగి వ్యవసాయ శాఖ అధికారులను సంతృప్తి పరిస్తే స్టాప్ సేల్స్ తొలగిస్తారు. వ్యవసాయ శాఖ అధికారులు సాంకేతికంగా చర్యలు తీసుకున్నట్లు నమ్మించడానికి స్టాప్ సేల్స్ ఇస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో పురుగు మందుల వాడకం తక్కువ. దీంతో కొందరు వ్యాపారులు,ఇతర రాష్ట్రాల నుంచి తక్కువ ధరకు పురుగు మందు కొనుగోలు చేసి ఇక్కడ అధిక ధరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఉదాహరణకు లీటరు పురుగుమందు రూ.300 చొప్పున కంపెనీ వద్ద కొనుగోలు చేసి రైతుకు రూ.600 అమ్ముతారు. ఈ విధంగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన పురుగు మందులకు బిల్లులు ఉండవు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వ్యాపారం చక్కగా కొనసాగిస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు రైతులు కోరుతున్నారు.

# కుక్కలు పట్టించడంలో కక్కుర్తి

### ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్న పంచాయతీ అధికారులు

### బిజెపి నేత గాలి హరిప్రసాద్



వేంపల్లె మేజర్‌న్యూస్: స్థానిక పంచాయతీ పరిధిలో వీధి కుక్కలు పట్టించడంలో కక్కుర్తి స్పష్టమవుతోందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ విమర్శించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేంపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రతి ప్రాంతంలో ఎక్కడ చూసినా కుక్కల బెడద దాపురించి ఉందన్నారు. గుంపులు గుంపులుగా ఒక్కసారిగా కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయన్నారు. అయితే పంచాయతీ అధికారులు తమకు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గతంలో కూడా వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. అధికారులు మాత్రం 100 లోపు కుక్కలను పట్టించారని, అయితే 300 కుక్కలు పట్టించినట్లు బిల్లులు చేసుకున్నట్లు ఆరోపణలు చేశారు. అన్ని కుక్కలను పట్టిస్తే ప్రస్తుతం ఎక్కడ చూసినా కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని.. దీనికి ఏమీ సమాధానం చెబుతారో చెప్పాలని ప్రశ్నించారు. రోజుకు రోజుకు కుక్కల దాడిలో చాలా మంది గాయాల పాలవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా పంచాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారి తనకు ఇష్టం వచ్చినట్లు సిబ్బందిని నియమించడం, పన్నులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలపై లేదన్నారు. ఒక వైపు వీధి కుక్కల బెడద, మరోవైపు ఆవులు ప్రధాన రహదారులపై కనిపిస్తున్నాయన్నారు. దీంతో ప్రజలు, వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# గణేష్ నిమజ్జనానికి కుందూ నది పరిశీలన

### మూడు ప్రదేశాల్లో నిమజ్జనానికి ఏర్పాట్లు



రాజుపాళెం,మేజర్‌న్యూస్: గ్రామాల్లో ఏర్పాటు చేసుకున్న గణేష్ విగ్రహాల నిమజ్జనానికి స్థానికంగా ఉన్నకుందూనదిని శుక్రవారం తహశీల్దార్ జి. వెంకటేశ్వర్లు,ఎస్ఐకె.వెంకటరమణ,విద్యుత్ శాఖ ఎ.ఈ వేణుగోపాల్ పరిశీలించారు. పుణ్యక్షేత్రమైనవెల్లాల సమీపంలోని కుందూ నది పై నిర్మించిన పాత కొత్త వంతెనలను పరిశీలించారు. పాత వంతెన కన్నా కొత్త వంతెన నుంచి గణేష్ నిమజ్జనానికి అనువుగా ఉంటుందని నిర్ధారించారు. ఇక్కడే గణేష్ నిమజ్జనానికి క్రేన్ ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.గణేష్ నిమజ్జనానికి చీకటి పడిన అక్కడ లైటింగ్, బారికేట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు కూలూరు,వెలవలి గ్రామ సమీపంలో ఉన్న కుందూ నది పై నిర్మించిన వంతెనలను పరిశీలించారు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే వినాయక విగ్రహాల నిమజ్జనానికి ఈ మూడు ప్రదేశాలు అనువుగా ఉంటాయని ఎంపిక చేశారు. గ్రామ రెవెన్యూ,,పంచాయతి కార్యదర్శులకు మండల స్థాయి అధికారులు పలు సూచనలు ఇచ్చారు.గ్రామస్థాయి అధికారులు, పోలీస్ సిబ్బంది సహకారంతో గణేష్ నిమజ్జనం రోజు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణ ఉండాలన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారుఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్ స్పెక్టర్ అశోక్ కుమార్ ఆయా గ్రామాల పంచాయతికార్యదర్శులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

# మానవత నైతిక విలువలపై బోధన



పులివెందులఅర్బన్ మేజర్‌న్యూస్: మానవత స్వచ్ఛంద సేవాసంస్థ–పులివెందుల శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మానవత సేవాసంస్థ వారు శ్రీసారెడ్డి చంద్రశేఖరరెడ్డి రిటైర్డ్ లెక్చరర్, వి. రాఘవరెడ్డి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మాన వత విలువలు, నైతికవిలువలను బోధించారు. ఈ కార్యక్రములో మానవత స్వచ్ఛంద సేవాసంస్థ సభ్యులు శ్రీయంవి .శేషయ్య, శ్రీరాజేశ్వరరెడ్డి, బివి .క్రిష్ణారెడ్డి బి. హరిశ్చంద్రారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పూజలందుకునేందుకు గణనాథుడు సిద్ధం

## నేడు ఘనంగా వినాయక చవితి వేడుకలు



పులివెందుల మేజర్‌న్యూస్ : నేడు వినాయక చవితి పండుగ సందర్భంగా శుక్రవారం పల్లెల్లో పట్టణాల్లో కొనుగోలు చేసిన వినాయక విగ్రహాలను తమ గ్రామాలకు లారీలలో, ఆటోలలో, ట్రాక్టర్లలో గణనాథులను తరలించారు. బోలో గణపతి మహరాజ్ కి జై అంటూ గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ బ్రాండ్ వాయిద్యాల మధ్య గ్రామాలకు వినాయక విగ్రహాలను తరలించారు. నేడు వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామాలలో పట్టణాలలో మండపాలు పనులు పూర్తి చేసి వినాయకుల విగ్రహాలను తరలించి మండపాలలో కొలువు తీరుతున్నారు. చవితిని పురస్కరించుకొని తెల్లవారుజామున నుండి గణనాధునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేయనున్నారు. ఈ వినాయక విగ్రహాలను గ్రామాలలో పట్టణాలలో నిర్వాహకులు మూడు రోజులు, ఐదు రోజులు, తొమ్మిది రోజులు, 11 రోజులు ఉంచి ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసినట్లు తెలిపారు. కొలువుదీరిన వినాయక విగ్రహాలను మూడు రోజుల తర్వాత కొంతమంది బ్యాండ్ వైద్యాల మధ్య నిమర్జనా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. మరికొంతమంది ఐదు రోజులకు నిమజ్జన కార్యక్రమం, కొంతమంది 11 రోజులకు నిమర్జనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా తొండూరు మండలం సైదాపురం సమీపంలో ఉన్న బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ కార్యాలయంలో వినాయక చవితి సంబరాలను నిర్వహిస్తున్నట్లు బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం ఎర్రగుంట్ల నుండి విగ్రహాన్ని తీసుకొచ్చి ట్రాన్స్పోర్ట్ గ్యారేజీలో లో కొలువు తీర్చారు. శనివారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. మూడు రోజుల పూజల అనంతరంసోమవారం నిమర్జనం కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు అలాగే మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.



# వినాయక విగ్రహం ఏ సమయంలో పెట్టాలంటే..?



పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ : ఈ ఏడాది చవితి తిథి సెప్టెంబర్ 6, 7 తేదీల్లో ఉంటుందని పండితులు తెలిపారు. అయితే ధృక్ సిద్ధాంతం ప్రకారం 7నే శనివారం వినాయక చవితి జరుపుకోవాలని సూచిస్తున్నారు. ఉ.11.03 గంటల నుంచి మ.1. 30 గంటల మధ్యలో గణేశుడి విగ్రహ ప్రతిష్ఠాపనకు శుభ ముహూర్తం ఉందని పేర్కొన్నారు. సాయంత్రం 6.22 గంటల నుంచి రా.7.30 మధ్యలో వరసిద్ధి వినాయక వ్రత సంకల్పం చేసుకోవచ్చని చెబుతున్నారు.

# మట్టి వినాయకుడు విగ్రహాలు పంపిని



వల్లూరు మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం గ్రా ఆధ్వర్యంలో మట్టి వినాయకుడు విగ్రహాలు పంపిణీ చేశారు, గ్రామంలోని ప్రజలకు ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా మట్టి విగ్రహాలు పంచడం జరిగిందని కడప జిల్లా చైర్మన్ లోకేష్, వైస్ చైర్మన్ శివ ప్రసాద్‌లు అన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఓపి విగ్రహాల ప్రభావాన్ని తగ్గించడంలో భాగంగా ప్రజలకు అవగాహన తెలుపుటకే మట్టి విగ్రహాల పంచడం జరిగిందన్నారు, ప్రజలకు అవగాహన తెలపడంలో కడప జిల్లాలో గ్రా అన్ని విధాల అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో రాయలసీమ రీజనల్ మీడియా చైర్మన్ రాఘ వ, కమలాపురం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చెన్నకేశవులు, వెంకటేష్, కడప పార్లమెంట్ టీడీపీ తెలుగు యువత సెక్రటరీ కొప్పల చిట్టిబాబు, మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మద్దూరి సురేష్, విశ్వనాథ్, భాస్కర్, సుమన్, సునీల్ తదితరులు పాల్గొన్నారు..

# గణపతి నవరాత్రుల సంబరాలకు గణనాధులు సిద్ధం

కవులాపురం మేజర్‌న్యూస్: గణపతిజి నవరాత్రుల సంబ రాలకు గణనాధులు సిద్ధమయ్యారు 7న వినాయక చవితి పండుగ పర్వదినం సందర్భంగా విగ్రహాల తయారీదారులు గణపతి విగ్రహాలను సిద్ధం చేసి మండపాలకు తరలిస్తున్నారు ఈ వినాయక చవితి ఉత్సవా లను పురస్కరించుకొని కమలాపురం నియోజకవర్గ వ్యాప్తంగా తదితర ప్రాంతాలలో ప్రత్యేక వినాయక విగ్రహా లు తయారు చేసే కేంద్రాలు ఏర్పడ్డాయి. కమలాపురం పట్టణం ఆర్ఎస్ రోడ్డులో పక్కన వివిధ రూపాలలో వినాయక విగ్రహాలు తయారు చేసి విక్రయిస్తున్నారు . జీవనోపాది నిమిత్తం ఇక్కడ గణపతి విగ్రహాలను రెండు నెలల ముందు నుంచి సిద్ధం చేసే పనిలో కళాకారులు నిమ్మగ్నమై ఉన్నారు. ఈ విగ్రహాలు లను రేటు ఉంటుందని అమ్మకాలు ఉంటాయని విగ్రహ తయారీదారులు చెప్పారు అయితే. నానాటికి ముడి సరుకులు ధరలు పెరిగిపోయాయని అమ్మకానికి సిద్ధంగా ఉన్న వినాయక విగ్రహాలు రేటు పెంచితే అమ్మకాలు సాగడం లేదు తయారీదారులు ఒక ఇంత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రసాయనాలు వాడకుండా పర్యావరణ పరిరక్షణ కాపాడే విధంగా మట్టి గణపతులను తయారుచేసి వాటర్ పెయింట్లను ఉపయోగించడం తో నిర్వహణ భారం పెరిగిపోతుందని అంటున్నారు. మొత్తానికి రంగురంగుల వినాయక విగ్రహాలను అమ్మకానికి సిద్ధం అయ్యాయి ఆ విగ్రహాలను శుక్రవారం నుంచి గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన మండపాలకు తరలించారు

**అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు**

కమలాపురం నియోజకవర్గం లోని ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డిలు తెలిపారు గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ సంతోషంగా ఎలాంటి సమస్యలు రాకుండా భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకోవాలని వారు తెలిపారు .

# వరద బాధితులకు పలువురు సహాయార్థం



వేంపల్లె, మేజర్‌న్యూస్: విజయవాడ వరద బాధితులకు పలువురు సహాయార్థం అందించారు. గత రెండు రోజులుగా టిడిపి ఆధ్వర్యంలో బాధితుల కోసం విరాళాలు సేకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం స్థానిక మాజీ సర్పంచ్ కుమారుడు శరత్ బాబు రూ. 5 వేలు నగదును టిడిపి నేత మహమ్మద్ షబ్బీర్ కు అందజేశారు. అలాగే దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి(దిల్మాంగే) తన వంతుగా రూ. 3 వేలు నగదు అందజేశారు. వరద బాధితులకు సాయం అందించేందుకు దాతలు ముందుకు రావాలని మహమ్మద్ షబ్బీర్ కోరారు.

# దోమల నియంత్రణ - మనందరి బాధ్యత



వేముల, మేజర్‌న్యూస్: వేముల మండలం లోని స్థానిక వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేల్పుల లో ఫ్రైడే – డ్రైడే సందర్భంగా ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి ప్రజలకు దోమకాట వల్ల వచ్చే వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమంను మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆద్వర్యంలో కల్పించడమైనది. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ, దోమ కాటు వలన మలేరియా,డెంగ్యూ,చికెన్ గునియా, మెదడు వాపు వ్యాధి,ఫైలేరియా వంటి వ్యాధులు వస్తాయని, కావున దోమలు వృద్ధి చెందకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఫ్రైడే– డ్రైడే కార్యక్రమం నిర్వహించాలని అలాగే నీరు నిల్వ ఉంచిన తొట్లు మరియు ఇతర పాత్రలు మూసి ఉంచాలి, ఇంట్లో ఉన్న నీటి కొళాయిల వద్ద నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి, శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులను ధరించాలి. వారానికి ఒకసారి నీటి తొట్టెలను ఇతర పాత్రను శుభ్రంగా కడిగి తుడిచి మరల నేను నింపుకోవాలి. దోమతెరను తప్పనిసరిగా వాడాలి సాయంత్రం ఐదు నుండి 6 గంటల సమయంలో తలుపులు కిటికీలు మూసి ఉంచాలి. ఇంటి లోపల పనికిరాని చెత్తను ఉంచరాదు. మురుగునీరు చేరకుండా చూసుకోవాలి. పనికిరాని చెత్త లేకుండా చూసుకోవాలి, కుళాయి వద్ద నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి, అలా చేసిన ఎడల దోమలు వృద్ధ చెందవు అని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు భాస్కర్, నాగేశ్వరి ఎం.ఎల్.హెచ్.పి.వీణా కుమారి ఆశా కార్యకర్త లక్ష్మీదేవి పాల్గొన్నారు.

# ఉచిత హెూమియో వైద్య శిబిరాన్ని విజయవంతం చేయండి

### – అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్

వేంపల్లె, మేజర్‌న్యూస్: గత కొన్నేళ్లుగా ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫె షనల్స్ అసోసియేషన్(అవోపా) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత హెూమియో వ్యైద్య శిబి రాన్ని విజయవంతం చేయాలని అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. ఈనెల 8వ తేదీ ఆదివారం స్థానిక శ్రీవాసవి కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు హెూమియో వైద్య శిబిరం అందుబాటులో ఉంటుం దన్నారు. ప్రముఖ హెూమియో వ్యైద్యుడు డాక్టర్ క్రిష్టపాటి శేషపాణిచే ఉచిత వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, వేంపల్లె పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వినాయక చవితి మండపాల వద్ద విద్యుత్ వారి హెచ్చరిక

లింగాల మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని అన్ని గ్రామాలలో వినాయక చవితి ఉత్సవాలు జరుగుతున్నందున విద్యుత్ ఏఈలు రమేష్ బాబు, మరియు బాల సంజీవులు,మాట్లాడుతూ వినాయక చవితి మండపాల వద్ద మండపం పైన విద్యుత్ తీగలు ఉన్నాయా లేదా గమనించండి ఒకవేళ విద్యుత్ తీగలు ఉంటే మా అధికారులు సంప్రదించండి విద్యుత్ మండపాలకు పైపులు వాడకండి వర్షాకాలం ఉన్నందున పైపులకు షాక్ కొట్టే అవకాశం ఉంటుంది. మండపాలక్ను కట్టలనే వాడాలి అలాగే లైటింగ్ కు జాయింట్ లేని వైరు వాడండి. డెకరేషన్ బల్బులుకు ఎక్కువ జాయింట్ లేకుండా చూడండి. దీపం వెలిగిస్తూ ఉంటారు అక్కడ విద్యుత్ వైరు దీపానికి దగ్గరగా ఉంచకండి.విద్యుత్ వైర్లు నేల మీద లేకుండా జాగ్రత్తలు తీసుకోండి స్విచ్ బోర్డు వద్ద తేమ లేకుండా పొడిగా ఉండేలా చూడండి. ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగినట్లయితే మీ దగ్గరలోని సబ్ స్టేషన్ కు గాని మీ దగ్గరలోని లైన్మెన్ గాని తెలియపరచాలన్నారు. అలాగే విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని లింగాల మండలంలో ని అన్ని గ్రామాల తెలుసుకోవాలని వారు అన్నారు.

# వినాయక చవితి బాధ్యతలు కమిటీ సభ్యులదే సి.వి రమణ



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో రూరల్ సీఐ రమణ ఆధ్వర్యంలో లింగాల మండలంలోని అన్ని గ్రామాలలో వినాయక చవితి విగ్రహం ఏర్పాటు చేస్తున్న వారికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. సీఐ రమణ మాట్లాడుతూ వినాయక చవితి పండగ సాంప్రదాయ ప్రకారం జరిపించాలన్నారు. వినాయక చవితి పండగ నుండి వినాయక స్వామి నిమజ్జన చేసేంతవరకు ఎటువంటి గొడవలు గాని ఎలాంటి కక్షలకు పాల్పడిన మద్యం సేవించి గొడవలు పెట్టుకున్న వెంటనే మా తెలపాలన్నారు. అలాగే వినాయక స్వామి వద్ద పగలు నైటు ఎవరో ఒకరు తప్పనిసరిగా ఉండాలి.వినాయక చవితి మండపం వద్ద విద్యుత్ వారి సలహాలు తప్పనిసరి తీసుకోవాలి. డీజే కార్యక్రమాలు నిషేధం, ఆర్కెస్ట్రా నిషేధం, టపాసులు నిషేధం, ఇలాంటివి ఎవరైనా అధిక్రమించి చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రమణ వారికి హెచ్చరించారు. ఎస్సై, మధుసూదన్ రావు మాట్లాడుతూ లింగాల మండలంలో అన్ని గ్రామాలలో వినాయక చవితి పండగ నుండి నిమజ్జన వరకు వినాయక చవితి పర్మిషన్ తీసుకున్న వారు ఈ నిబంధనలకు కట్టుబడి ఉండాలని అన్నారు. ఏ గ్రామంలో అయినా ఎటువంటి గొడవలు జరిగిన వినాయక చవితికి పర్మిషన్ తీసుకున్న వారు వెంటనే మాకు తెలుపాలని లేదంటే పర్మిషన్ తీసుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# యోగివేమన విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన శ్రీ నలంద విద్యార్థులు



పెండ్లిమర్రి మేజర్‌న్యూస్: పెండ్లిమర్రి మండలంయోగి వేమన విశ్వవిద్యాలయంలో లలిత కళల విభాగం వారు ఏర్పాటు చేసిన చిత్రకళల ప్రదర్శనను శ్రీ నలంద పాఠశాల విద్యార్థులు సందర్శించినట్లు పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మణ స్వామి తెలిపారు. నలంద పాఠశాల నుంచి 35 మంది విద్యార్థులు ఆర్ట్ గ్యాలరీ, బొటానికల్ పార్కు మరియు ఇన్సెక్టివ్ మ్యూజియాన్ని సందర్శించారు. ఇందులో భాగంగా యోగివేమన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే కృష్ణారెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొని ఆవిభాగాల గురించి అవగాహన చేసుకోవడం చాలా ముఖ్యమన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు ప్రోత్సహించిన పాఠశాల యాజమాన్యాన్ని వారు అభినందించారు. లలితకళ విభాగధిపతి డాక్టర్ కే. మృత్యుంజయ రావు మరియు అకడమిక్ కన్సల్టెంట్ చిన్న రాయుడు, వాసవి ల చిత్రాన్ని ఎలా గీయాలి ప్రతి చిత్రం వెనుక దాగి ఉన్న నిగూఢమైన ఆంతర్యాన్ని విద్యార్థులకు చాలా చక్కగా వివరించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ ప్రిన్సిపల్ పి పద్మ, ఫైన్ ఆర్ట్స్ డిపార్ట్మెంట్ హెచ్ఓడి డాక్టర్ కే. మృత్యుంజయ రావు, పాల్గొన్నారు.

# ప్రకృతిహిత వినాయకుడిని పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం

## జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి



కడప, మేజర్‌న్యూస్: ప్రకృతిహిత వినాయకుడిని పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం మని జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కోటిరెడ్డి సర్కిల్ వద్ద కడప నగర పాలక సంస్థ, ఏపీ కాలుష్య నియంత్రణ మండలి వారి సంయుక్త ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి చేతులమీదుగా దాదాపు 2 వేల ఉచిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి మాట్లాడుతూ... సహజ రంగులతో తయారు చేసిన మట్టి గణేష్ విగ్రహాలను ప్రోత్సహించి, పర్యావరణ పరిరక్షణకు పాటుపడదామని.. మనమందరము వినాయకుని పండుగను పర్యావరణానికి అనుకూలంగా జరుపుకుందామన్నారు.సహజ రంగులతో మట్టి విగ్రహాలను తయారు చేయడం స్వచ్ఛతకు ఒక చిహ్నమే గాక.. ఖర్చుకూడా తగ్గి ఆర్థికంగా కూడా కొంత వెసులుబాటు కలుగుతుందన్నారు. వినాయక చవితి విశిష్ఠతను కాపాడేందుకు మనమందరము సమిష్టిగా కృషిచేయడం వల్ల ఒక గొప్ప మార్పును సాధించవచ్చునన్నారు. మన చెరువులు, జలవ నరులకు నష్టం కలిగించే వ్యర్థ పదార్థాల వినియోగం తగ్గిందామనీ అన్నారు.చెరువులు, సరస్సులు జలాశయాలు, జీవరాశుల మను గడ ముఖ్యమని వాటి సంరక్షణ మనందరి బాధ్యత అన్నారు. వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు విషపదార్థాల వినియోగం వలన జలవనరులు కాలుష్యానికి గురవుతు న్నాయన్నారు. వీటి వలన జలవనరుల నాణ్యత తగ్గడంతో పాటు వృక్ష, జంతు జీవనం పై ప్రభావము కలుగుతుందన్నారు. నీటిలో విష రసాయన వ్యర్థాలు కలవడం వలన ఊపిరితిత్తులతో పాటు, చర్మ, రక్త, కంటి సంబంధ వ్యాధులతో పాటు ఇతర వ్యాధులు వస్తాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ మట్టితో తయారుచేసిన వినాయకుని ప్రతిమలను వినియోగించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. చేయకూడనివి ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌లో జిప్సం, గంధకం, మెగ్నీషియం వంటి హానికర రసాయనాలు వుంటాయని కనుక ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల తయారీని మానేద్దాం.కృత్రిమ రంగులలో కాడ్మియం, పాదరసం, ఆర్సెనిక్, తగరము, కార్బన్ వంటి రసాయనాలు ఉండటం వలన జలవనరులు కలుషితమవుతాయి.లి విగ్రహాల అలంకరణకు ప్లాస్టిక్, థర్మోకోల్ వంటి వస్తువులు వాడటం వలన జలవనరులు కలుషితమవుతాయి. చేయవలసినవి మట్టితో చేసిన ప్రతిమలను వాడుదాం. విగ్రహాల తయారీకి సహజసిద్ధమైన రంగులను, ప్రకృతిలో లభ్యమయ్యే పత్తి, నార వంటి పదార్థాలను వినియోగిద్దాం. భూమిలో కలవని వ్యర్థాల ను చెరువులు, సరస్సులలో కలవకుండా చూద్దాం. పండుగ రోజు లలో లౌడ్ స్పీకర్ల వినియోగం తగ్గిద్దాం. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తోపాటు ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ రాకేష్ చంద్ర, డిఎఫ్ఓ నాగమణి, ఏపీ కాలుష్య నియంత్రణ మండలి డీఈ పి. శ్రీనివాసరావు, ఏఈ అనిల్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.